# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 7 సంచిక -01 కృష్ణా/విజయవాడ జనవరి - 2026 పేజీలు - 36 రూ.20.00





## చదువా? ముస్తాబా? సతమతమౌతున్న చదువుల తల్లి

# రాష్ట్ర కార్యవర్గ సమావేశం



రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు



రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్



రాష్ట్ర కోశాధికారి ఆర్. మోహనరావు



రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు



రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి


రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు


ఎస్‌సిఇఆర్‌టి డైరక్టర్ వారికి యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ప్రాతినిధ్యం


సమగ్ర శిక్ష అడిషనల్ ఎస్‌పిడి ప్రసన్న కుమార్ వారికి
పిడిఎఫ్ ఎమ్మెల్సీ, యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ప్రాతినిధ్యం


ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల డైరక్టర్ వారికి
పిడిఎఫ్ ఎమ్మెల్సీ, యుటియఫ్ నాయకత్వం ప్రాతినిధ్యం



యుటియఫ్ ముద్రించిన ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్స్ కమీషనర్ & డైరక్టర్ వారిచే
ఆవిష్కరణ - ప్రచురణల విభాగం, రాష్ట్ర నాయకత్వం

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**సంపాదక వర్గం**

**కె.సురేష్ కుమార్**

ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్

నక్కా వెంకటేశ్వర్లు

సిహెచ్.శ్రీహరి

సిహెచ్.శ్రీనివాసరావు

జె.రామకృష్ణ


## ఈ సంచికలో...


| | |
|---|---|
| పద వికాసం | - 04 |
| అసమర్థుని జీవయాత్ర | - 05 |
| డిజిటలైజేషన్ బాటలో ఉద్యోగులు... | - 07 |
| సమాజంలో స్త్రీ పాత్ర | - 09 |
| కష్టం విలువ (కథ) | - 10 |
| లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర ... | - 11 |
| మహోన్నతి వ్యక్తి మైనేని | - 12 |
| ప్రశ్నోత్తరాలు | - 13 |
| ఉద్యమవార్తలు | - 14 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 28 |



| | |
|---|---|
| 5 సం॥ చందా : | ` 850-00 |
| 2 సం॥ చందా : | ` 375-00 |
| సం॥ చందా : | ` 200-00 |

**Union Bank Online**

**A/c No. 346402010025027**

**IFSC Code : UBIN0534641**

**ఐక్యఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి

గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2973763

MobileNo. : 9494112533

Website : www.aputf.org

E-mail : ikyopadhyaya1975@gmail.com


# 100 రోజుల హడావుడి...

ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వరంగ పాఠశాలల్లో ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించుటకై ఉన్నతాధికారులు 2025 డిసెంబర్ 6 నుండి 2026 మార్చి 15 వరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు. దీని కోసం విద్యా శాఖ ఉన్నతాధికారుల నుండి మండల స్థాయి వరకు మరియు అన్ని జిల్లాల్లో జిల్లా కలెక్టర్ ల నుండి అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా మరియు మండల స్థాయి అధికారుల వరకు హడావుడి చేసేస్తున్నారు. ఇదంతా మెరుగైన ఫలితాల కోసమట. 100 శాతం ఫలితాల కోసం 100 రోజుల ప్రణాళిక అనేది ៖మెరుగైన៖ అనే పదంలో దాగుంది. 100 శాతం అనేదే అశాస్త్రీయం. అలాంటి 100 శాతం కోసం ఒక వైపు 100 రోజుల ప్రణాళిక, మరోవైపు (ఏమి చేసి అయినా 100 శాతం సాధించాలి( అంటూ అధికారుల సలహాలతో కూడిన ఆదేశాలు. ఈ 100 శాతం ఎందుకోసం, ఎవరికోసం?

విద్యార్థులను ఎలా తీర్చిదిద్దాలో ఉపాధ్యాయ శిక్షణ లేని, విద్యార్థుల అభ్యసన స్థాయిలు తెలియని అధికారులు ప్రణాళికలు రచిస్తే సుశిక్షతులైన, దశాబ్దాల అనుభవమున్న, ఇప్పటికే వేలాది విద్యార్థులను తీర్చిదిద్దిన, గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థుల మరియు వారి కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితులతో పాటు వారి అభ్యసన స్థాయిలు, అభ్యసన అవసరాలు తెలిసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఆ ప్రణాళికలను అమలు చేయవలసి రావడం హాస్యాస్పదమే కాదు అభ్యంతరకరం కూడా. ఈ ప్రణాళిక ప్రకటించే ముందు ఉపాధ్యాయ సంఘాలను కానీ ఉపాధ్యాయుల్లోని విషయ నిపుణులను కానీ సంప్రదించిన దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు ఏకపక్షంగా నిర్ణయించడం వెనుక విద్యార్థుల భవిష్యత్ కన్నా ఉపాధ్యాయులను వేధించడం, మరెవరికో లాభం చేకూర్చడమే లక్ష్యంగా కనిపిస్తుంది.

ప్రతిరోజూ పరీక్ష విద్యార్థులకు నష్టం. (ఏమి చేసి అయినా 100 శాతం ఫలితాలు( కార్పొరేట్ లకు లాభం. విద్యార్థుల అభ్యసన, ధారణ అవసరాలను బట్టి కాకుండా రాష్ట్రమంతా అన్ని రకాల విద్యార్థులకు ఒకే రకమైన షెడ్యూల్ అశాస్త్రీయం. ఏ రోజుకారోజు పరీక్ష, వెంటనే మూల్యాంకనం, వెనువెంటనే మార్కులు అప్‌లోడ్ చేయడం, ఇవన్నీ ఉపాధ్యాయుల పనిగంటలు పెంచి లేబర్‌కోడ్‌లను అమలు చేయడమే. పైగా అడాప్షన్ అధికారుల పేరుతో వివిధ శాఖల వారితో మానిటరింగ్ చేయించడం ఉపాధ్యాయులను అవమానిచడమే. ఎంఈఓలకు హైస్కూల్స్‌పై లేని పెత్తనాన్ని ఆపాదించి విద్యారంగంలో చిచ్చులు పెట్టడం ఇవన్నీ ఉపాధ్యాయులను మానసిక ఆందోళనకు గురిచేయడమే.

10వ తరగతిపై మాత్రమే ఇంత అనవసర రాద్ధాంతం ఎందుకో? 10వ తరగతి పట్ల అన్ని స్థాయిల్లోని అధికారుల ఓవరాక్షన్ మానుకొని, ప్రణాళికలు, ఫలితాలు ఉపాధ్యాయులకు వదిలేసి, సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో మానిటర్ చేస్తే నిజమైన, మెరుగైన ఫలితాలు సాధిస్తారు. ఇది చరిత్ర చెబుతున్న అనుభవం. ఈ హడావుడి అంతా చూస్తుంటే (ఊళ్ళో పెళ్ళికి .... ల హడావుడి( అనే నానుడి గుర్తుకు రాదూ!

PRINTED AND PUBLISHED BY **KANDALA SATYA SUBRAHMANYA PRASAD**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : K SURESH KUMAR**

## పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | 3 | 4 | ■ | 4 | 5 | |
| | 6 | ■ | | ■ | 7 | ■ | | ■ |
| | ■ | 8 | | ■ | ■ | 9 | | 10 |
| ■ | 11 | ■ | ■ | 12 | | 13 | ■ | |
| 14 | | | 15 | | ■ | 16 | ■ | |
| | ■ | 17 | | | 18 | | ■ | |
| | 19 | ■ | ■ | ■ | ■ | | 20 | |
| 21 | | | | 22 | ■ | ■ | ■ | 23 |
| ■ | | ■ | 24 | | ■ | 25 | | |

## గత డిసెంబర్ నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 ఆ | 2 త్రే | య | ■ | 3 లు | 4 సా | కా | ■ |
| 5 అ | ■ | తా | ■ | 6 జా | ■ | లు | ■ | 7 వి |
| 8 జ | త | ■ | 9 జ | మా | నా | ■ | 10 తా | వి |
| ■ | ■ | 11 మై | ■ | త | ■ | 12 బె | ■ | గి |
| 13 రా | మ | దా | సు | ■ | 14 త | దు | ప | రి |
| ■ | ■ | నం | ■ | 15 సి | ■ | రు | ■ | ■ |
| 16 హం | పి | ■ | 17 వ | నా | మా | ■ | 18 ప్రా | 19 స |
| గు | ■ | 20 గో | ■ | ర | ■ | 21 మా | ■ | రి |
| ■ | 22 శ | వా | రు | ■ | 23 క్షే | మా | కా | ■ |

### ఆధారాలు

- యం.జోగిరాజు

**అడ్డం**

1) ఈ కూరగాయ మాతృ హంతకి
4) నాగాలాండ్ రాజధాని
6) బుర్ర అట్నుండి
7) తక్కువ
8) వాలము
9) పుట్టనిది
12) ఒక ఆయుధం
13) హిందీ నేను
14) గరిష్ట సామాన్య భాజకం
17 ) పెద్ద పాత్ర
18) బడిలో సేవకురాలు
19) తెలుగు సిక్స్ అటుగా
20) దెబ్బ
21) 150 సం॥లు పూర్తి చేసు కున్న గీతం
25) క్రోధం
26) కౌరవ సోదరి

**నిలువు**

1) స్త్రీ
2) లక్ష్మి
3) కళ్ళకు అందాన్నిచ్చేది
5) పార్వతి
10) ఆముక్తమాల్యదను ఇలా కూడా అంటారు
11) విదేశీ పర్యటనకు అనుమతి
12) విషం
15) ఖాళీ చోటు
16) దేవయాని భర్త
17) వాటా కింది నుండి
19) ఆజ్ఞ
21) వంగ మొక్కలు తడబడితే
22) కోసే సాధనం
23) చేపలు పట్టేది
24) కోయుట తలకిందులుగా

- (సమాధానాలు వచ్చే సంచికలో)

### పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2026 జనవరి 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

### పద వికాసం డిసెంబర్ నెల విజేతలు

1. డా॥ మొర్రి పిచ్చయ్య గిద్దలూరు, ప్రకాశం జిల్లా
2. కె.విజయకుమార్ పి.సి.పల్లి (మం), ప్రకాశం జిల్లా

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయ బడుతుంది.

## అమ్మో కార్పొరేట్ ...జర భద్రం



అదేదో తింటే... గ్యాస్‌తో ఆసుపత్రి
పరీక్షలు మీద పరీక్షల హడావిడి
రోగి, మిత్రులు భయంతో గజగజ
అమ్మో కార్పొరేట్ ఆసుపత్రి.. ఆరోగ్యం జరభద్రం
ఫీజులు మనవే, పిల్లలు మన వారే.. పెత్తనం మాత్రం వారిది
జైలులాంటి గదులు ... అభివృద్ధి పేరుతో బోలెడు ఫీజులు
అడగడానికి లేదు ... పిల్లలను చూడ్డానికి లేదు
అమ్మో కార్పొరేట్ పాఠశాల.. విద్య పట్ల జరభద్రం
వాహనం మనది, నడిపే ఆయిల్ మనది
రోడ్డంతా గతుకులే ... రోడ్డెక్కితే మాత్రం తోలు (టోల్) తీస్తారు
ఎందుకు కట్టాలి అడగటానికి లేదు..చెప్పేవారు లేరు
అమ్మోకార్పొరేట్ రోడ్లు..రోడ్లమీద జరభద్రం
కరెంట్ , చెత్త మీద యూజర్ పన్నులు
ప్రతిదానికి డబ్బులే .. ఈ డబ్బంతా ఎవరికోసం
కార్పొరేట్ల కోసం... వారి కోసం
అమ్మో కార్పోరేట్ మాయాజాలం....పన్నుల చెల్లింపు లో జరభద్రం
నిన్నటిదాకా సామాజిక న్యాయం.. నేటి నుంచి అన్ని బంద్
పని గంటలు చెల్లవు.. ప్రశ్నించే గొంతుకలు ఉండొద్దు
చట్టం, న్యాయం కార్పొరేట్‌లకే వర్తింపు - ప్రజలకు కాదు
అమ్మో కార్పొరేట్ కంపెనీలు ... వారి పట్ల జరభద్రం
జవాబు దారి తనం ఉంటుందట... కానీ జవాబు చెప్పేవారు కరువు
ఏలిన వారు ప్రజలు సర్దుకుపోవాలి అంటారు
వాళ్ళు బాగుంటేనే మీరు బాగుంటారని నీతులు చెబుతారు
అమ్మో కార్పోరేట్ సేవలో పాలకులు ...పాలకుల పట్ల జరభద్రం
మన శ్రమ మిగులుతో లాభాలు ... పెట్టుబడి పెట్టి మరిన్ని లాభాలు
ఆ పెట్టుబడి చుట్టూ ప్రజల్ని తిప్పేస్తూ ... కార్పొరేట్స్ బాగుండాలి అందులో మనం ఉండాలి
పాలకులు ప్రజల మనసులు మారుస్తున్నారు ... మారాల్సింది ప్రజలు కాదు పాలకుల విధానాలు
భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించాలి ... ఐక్యతతో శ్రమకు విలువిచ్చే సమాజాన్ని సృష్టించాలి
కార్పొరేట్‌లు కాదు ప్రభుత్వ రంగమే ప్రజలకు భద్రత ఇచ్చేది

- సూర్య

పుస్తక సమీక్ష




ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా

త్రిపురనేని గోపీచంద్‌గారి అజరమరమైన పుస్తకరాజం అసమర్థుని జీవయాత్ర ఈ మాసం పుస్తక సమీక్ష లో చూద్దాము.

ప్రముఖ నాస్తిక వాది, హేతు వాది అయిన త్రిపురనేని రామ స్వామి చౌదరి గారి కుమారుడు గోపీచంద్ 1945-46 మధ్య ఈ నవల రచించారు.ఇది అసమర్థుడు,అసమర్థుని భార్య, అసమర్థుని మేనమామ, అసమర్థుని ప్రతాపం, అసమర్థుని అంతం అనే అయిదు ఉప శీర్షికలతో రాయబడిన తెలుగు తొలి మనో వైజ్ఞానిక నవల.తెలుగు నవలా సాహిత్యంలో ఒక ప్రసిద్ధ రచనగా కొనియాడ బడుతోంది.

ప్రతి మనిషికి తనదైన ఒక వ్యక్తిత్వం ఉంటుంది. ఈ నవలలో కథానాయకుడు సీతారామారావు పాత్ర తన ఆదర్శాలకు ఊహలకు, వాస్తవ జీవితానికి మధ్య సమతుల్యత కోల్పోయి ,పరి స్థితులకు తగిన సర్దుబాటు చేసుకోలేక తనను తాను అంతం చేసుకునే విచిత్రమైన వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలబడింది. ప్రతి మనసులోనూ ఇలాంటి సీతారామారావులు ఉంటారు.ఆ విషయాన్ని ఈ నవల చాలా బలంగా చెప్పింది.

సీతారామారావు జీవితం విచిత్రమైనది.ఉన్నత శిఖరాగ్రం నుండి స్వచ్ఛమైన జలంతో భూమి మీద పడి మలినాన్ని కలుపుకొని మురికి కూపం లోకి ప్రవహించే సెలయేటిని జ్ఞప్తికి తెస్తుంది" అనే మాటతో ప్రారంభమైన ఈ నవల అచ్చం నాటక లక్షణమైన 'నాంది'ని గుర్తుకు తెస్తుంది. కావ్యాలు నాటకాలలో సంప్రదాయమైన ఈ నాందిలో భావి కథార్థ సూచన ఉంటుంది.నవల ప్రారంభంలో సీతారామారావు గురించి చేసిన పై పరిచయ వాక్యాలలో భావి కథ గర్భితమై ఉంది. కథానాయకుడు కులీనుడు జమీందారు బిడ్డ. బాగా చదువు కున్నవాడు. అతని ఉన్నతమైన జీవితం స్వచ్ఛమైన సెలయేరు లాంటిది. కాని పరిచయ వాక్యాలలో చెప్పినట్టు ఉన్న తమైన శిఖరాగ్రం నుండి మురికి కూపం లోకి చేరిన సెలయేరులా అతని ఆలోచనలు, అతని స్వభావం అతని అధఃపతనానికి కారణమయ్యాయి.

అతడు అగర్భ శ్రీమంతుడు.అతని తాత ముత్తాతలు వంశ పేరు ప్రతిష్టల కోసం చుట్టు పక్కల వారికి ఎన్నో దానాలు త్యాగాలు చేశారు.

ఆ ఊరి చెరువు, సత్రం అతని ముత్తాత కట్టించాడు. దేవాలయం అతని తాత కట్టించాడు.దేవుని పెళ్లికి పీటలపై కూర్చొని కల్యాణం జరిపే హక్కును అతని తండ్రి ముప్పై వేలు ఖర్చు పెట్టి కోర్టుకు వెళ్లి సాధించాడు.వాళ్ల కమతాలలోకి పనికి రావాలని ఊళ్లో అందరూ ఉవ్విళ్లూరుతుంటారు. సరైన అజమాయిషీ లేక పోవడం వల్ల వీలైనంత కాజేయవచ్చు అని కొందరు బాహాటంగా అంటుంటారు.

సీతారామారావు కూడా తాత తండ్రుల వంశ ప్రతిష్ట నిల బెట్టాలని భావిస్తాడు.ఉదార స్వభావంతో అడిగిన వారికి లేదనకుండా దాన ధర్మాలు చేస్తాడు.' వాళ్ల వంశంలోనే ఆ గొప్ప తనముంది. ఎముక లేని చెయ్యి' అని ముఖస్తుతి చేసి చాలామంది అతని ద్వారా లబ్ధి పొందుతారు. అతని తండ్రి దగ్గర కొందరు అప్పులు తీసుకున్నారు కాని తండ్రి చనిపోయాక చాలా మంది అప్పులు ఎగ్గొట్టారు. సీతారామారావు కూడా వారి దగ్గర డబ్బు వసూలు చెయ్యడు.పోనీలే వాళ్ళు కూడా బతకాలి కదా అని డాబు చూపిస్తాడు.మేనమామ అత్త కూడా అతన్ని పొగొడ్తలతో ఉబ్బించి లౌక్యం చూపి అతనికివ్వాల్సిన డబ్బు ఎగ్గొడతారు. డబ్బు నష్ట పోయినా 'నువ్వెంత మంచి వాడివి బాబూ' అనే మాటకు పొంగి పోతాడు. 'బతికినన్ని నాళ్లు ఇలా బతికితే చాలదా, 10మందితో మంచివాడనిపించుకొని పొమ్మన్నారు పెద్దలు' అని ఠీవిగా చెప్తాడు.అతని స్వభావాన్ని గమనించిన రామయ్య తాత చెప్పిన మాటలు అతని తలకెక్కవు.ఇప్పటికే సమాజంలో మనల్ని పొగిడి ఉబ్బించి పబ్బం గడుపుకునే వాళ్ళున్నారు.ఎవరు ఎందుకు మాటాడుతున్నారో, ఎలా నటిస్తారో తెలుసుకోక పోవడం అసమర్థుల లక్షణమే.లక్షలు లక్షలు దానాలు చేసిన అతడు చివరకు వంద రూపాయలు లేక తల్లడిల్లడం అతని దుర్భర దారిద్ర్యానికి, ఆర్థిక క్రమశిక్షణ లేక పోవడం వల్ల కలిగే నష్టానికి నిదర్శనంగా నిలుస్తుంది.

పెళ్ళి పట్ల కూడా అతనికి ఆదర్శ భావాలున్నాయి.పెళ్ళి చేసుకోను అని అతడు చెప్తుంటాడు.చివరకు చేసుకోక తప్పని సరి అయినపుడు పెళ్లికి ఒక మహత్తర అర్థం కల్పిస్తాను అంటాడు.నిజానికి అతడు కాలేజీలో చదువుతున్నపుడు ఇందిర అనే అమ్మాయిని ప్రేమించాడు. పెళ్ళి చేసుకోకపోతే ఆమె అతన్ని దగ్గరకు రానివ్వదు. అందుకే పెళ్లి కొడుకయ్యాడు.తన ఊహల ఊబిలో ఇరికి ఇబ్బందుల పాలయ్యాడు. ఉన్న ఆస్తులన్నీ కరిగిపోయాయి. ఉద్యోగం చేయక తప్పలేదు." ఉన్నన్ని రోజులు కన్ను మిన్ను కానక ఖర్చుపెట్టాడు.

ఇపుడు అనుభవిస్తున్నాడు,అయినా మన కోసం అతడు ఏమైనా చేశాడా, మంచివాడు అనిపించు కోవడానికి చేశాడు"అని చుట్టు పక్కల వాళ్ళు ఈసడించుకున్నారు. చులకనగా నవ్వారు.లోకం తీరు ఇంతే.ఉన్నప్పుడు పొగిడి పొందడం,లేనపుడు ఎగతాళి చేయడం.ఇది తెలుసుకోని వారే అసమర్థులు.

ఈ ప్రపంచంలో జ్ఞానం ఉన్నవాడు సుఖ పడలేడు.అజ్ఞాని మాత్రమే సుఖ పడతాడు, అజ్ఞానిని ఆలోచనలు వేధించవని అందని ఆదర్శాల కోసం హైరానా పడడని చుట్టూ ఉన్నవారికి చెప్పడం మొదలు పెడతాడు.అతని తల ఆలోచనల పుట్ట అయింది.అతడు ఏ పని పాటా లేని అసమర్థుడయ్యాడు. అన్నం కోసమే ఈ జీవితం, ఇంతమంది దేశాధి నేతలున్నారు. అందరికీ అన్నం దొరికే మార్గం కనుక్కో లేకపోయారు.

అని తను సంపాదించడం చాత కాక తన వైఫల్యాన్ని ఇతరుల మీదకు నెట్టేసాడు.తను మంచివాడని ఇతరులు దుర్మార్గులు మోసగాళ్ళు అని నిందిస్తాడు.మనం కూడా ఇతరులే మన కష్టాలకు కారకులని పలాయన వాదం చూపిస్తాం. ఈ సన్నివేశాలు చదివినపుడు మనసు బరువెక్కుతుంది. ఏదో ఒక సందర్భంలో ఎవరయినా ఇలాంటి భావజాలం కలిగి ఉంటే వారి హృదయం విచిలితం అవుతుంది.

నలభై వేల రూపాయల అప్పు ఎగ్గొట్టిన మేనమామకు ఒక వంద రూపాయలు సహాయం చేయమని ఉత్తరం రాస్తాడు. మేన మామ పట్టించుకోడు. నీకు సహాయం చేసిన డబ్బుతో వంద కుక్కలు కొనుక్కుంటే అవి విశ్వాసం చూపేవని మరొక ఉత్తరం రాస్తాడు. మేనమామ చాలా ఘాటుగా జవాబు ఇస్తాడు. బాబూ మీరు కీర్తి మనుషులు, డబ్బులేకపోయినా బతగ్గలరు మేము అలా కాదు డబ్బు లేకపోతే బతకలేము, అందుకే నీకు వంద రూపాయలు ఇవ్వలేను' అనే అతని ఉత్తరానికి ఇతని హృదయం గాయ పడుతుంది. ఎవరి అజ్ఞానానికి వారే బాధ పడాలి. ఎవరి చర్యల ఫలితం వారే అనుభవించాలి. ఇతరులను నిందించి ప్రయోజనం లేదు.జీవిత ప్రవాహం మహా వేగంతో వెళ్లి పోతోంది. ఇదొక మహా సంగ్రామం. ఇందులో పిరికి వాళ్లకు చోటులేదు అనే అతని మేనమామ మాటలకు సీతారామారావే కాదు మనం కూడా విల విలలాడుతాం.

ఎవరి మీదో కలిగిన కోపాన్ని ఇంకెవరి మీదో చూపినట్టు నిష్కారణంగా తన కోపాన్ని కూతురు పై చూపిస్తాడు.ఎన్నో తిప్పలు పడి ఏదోలా సంపాదించి భార్య వండిన అన్నాన్ని తిట్టుకుంటూ తిని భార్యను కొట్టి బయటకు వెళ్లిపోతాడు.అత్త మీద కోపం దుత్త మీద చూపిన సామెత చందంగా మన లోని ఈ అసమర్థ లక్షణం ఉంటుంది. మానవ వ్యక్తిత్వంలో ఈ స్వభావాన్ని సహజ సిద్ధంగా చిత్రించిన గోపిచంద్ మనల్ని ఆలోచనల్లో పడేస్తాడు. ప్రేమించి పెళ్లాడిన అతని భార్య అతని ద్వారా నరకం చూస్తుంది.అతని కోపం అతని నవ్వు అతని మాట అతని ఉద్రేకం ఇవేవీ ఆమెకు రుచించవు. యాంత్రికంగా బతుకుతుంది.ఇప్పటికీ ఒకే ఇంట్లోని దంపతులు యాంత్రికంగా బతుకుతున్నారు అనిపించి ఇలాంటి సందర్భంలో మనం ఎలా ప్రవర్తిస్తామో ఇంట్లోని సమస్యలకు ఎలా స్పందిస్తు న్నామో తెలిసి ఆలోచనలో పడతాము.

అసమర్థుని చివరి భాగం అసమర్థుని అంతం.తన ఊహలకు వాస్తవానికి మధ్య వైరుధ్యం ఎక్కువై, ఎలా ఉండాలో అర్థం కాక,అర్థం అయినా అలా ఉండలేక ఎడతెగని పాముల్లా కాటేస్తున్న ఆలోచనల నుండి తప్పించుకోలేక అద్దం ముందు నిలబడి తన గుండెను తాను బాదుకోవడం, లోకం మంచిదారిని వదిలేసి తన లాంటి మంచి వాళ్ళతో ఆడుకుంటోంది అని తీవ్ర వ్యాకులతకు గురై పలాయన వాదియై పోతాడు. తను ఎలా ఉండాలని కలలు కన్నాడో, వేటిని గొప్ప ఆదర్శాలుగా భావించి బతకాలనుకున్నాడో అలా బతకలేక, సంఘంతో సర్దుబాటు చేసుకోలేక ఉన్మత్త స్థితి ఆవరించి తన గొంతు తానే నులుముకొని, తన శరీరాన్ని తానే హింసించుకొని మరణిస్తాడు. ఈ చివరి ఘట్టంలో సీతారామారావు పరిస్థితికి మనసు ద్రవిస్తుంది. నవల పూర్తయ్యే సరికి ప్రతి పాఠకునిలోను ఒకో సీతారామారావు ఉన్నాడని, తనది అసమర్థుని జీవయాత్ర అని అనిపిస్తుంది.

వ్యక్తికి వ్యక్తికి మధ్య, వ్యక్తికి సమాజానికి మధ్య సమన్వయం కొన్నిసార్లు లోపిస్తుంది.దీని సర్దుబాటుకు వ్యక్తులు మానసికంగా సిద్ధం కాకపోతే, ముందుచూపు లేకపోతే మనం కూడా సీతారామారావులా 'ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ కు గురై కుంగిపోతాము. పరిస్థితులతో సర్దుబాటు చేసుకొంటూ తన స్వభావాన్ని ఆదర్శాలను వదలక పోవడం సమర్థుల లక్షణం.

"జీవితం ఒక మహా సంగ్రామం. ఇందులో అసమర్థులకు పిరికి వాళ్లకు చోటులేదు.ఎటువంటి గడ్డు పరిస్థితి లోను మన వ్యక్తిత్వం చెడిపోకుండా గట్టి పట్టుదల, మానసిక స్థైర్యం కలిగి ఉండాలని, మనది అసమర్థుని జీవయాత్ర కాకూడదని "ఈ నవల చెప్తుంది.డెబ్బయి అయిదేళ్ళు కిందట రాసిన నవల అయినప్పటికీ ఇప్పటికీ ఇందులోని పలు అంశాలు, ఇందులోని సీతారామారావు ఆలోచనలు మనల్ని వెంటాడుతాయి. సమకాలీన సమాజాన్ని ప్రతిబింబిస్తూ భావికాలానికి కూడా మార్గ నిర్దేశం చేసే ఈ నవల, తెలుగు నవలా సాహిత్యంలో ఒక క్లాసికల్ నవలగా పేరు పొందింది. కావ్య ప్రయోజనాలుగా చెప్ప బడిన లక్షణాలలో ఒకటైన వ్యవహార దక్షత (జ్ఞానం)మనలో నిండాలని చెప్పిన రచయిత శ్రీ త్రిపురనేని గోపిచంద్ ఉత్తమ రచయితగా పేరు పొందడానికి అతను ఎంచుకున్న కథ, అతని రచనా విధానమే కారణం.


## ఐక్యఉపాధ్యాయ

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సంII ల చందా | రూ. | 375.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సంIIలు) | రూ. | 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కలర్ పేజీ | రూ. | 30,000.00 |
| 2,3 కలర్ పేజీ | రూ. | 20,000.00 |
| లోపలి కలర్ పేజీ | రూ. | 15,000.00 |

# డిజిటలైజేషన్ బాటలో... పెన్షన్ - పిఎఫ్



ఉద్యోగుల పెన్షన్, పిఎఫ్ తదితర రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులు డిజిటలైజేషన్ దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. డిసెంబర్ 12వ తేదీన జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో పెన్షన్, పిఎఫ్‌లపై తయారు చేసిన రెండు ఆన్‌లైన్ అప్లికేషన్లను ఉద్యోగ సంఘాల ముందుంచి సూచనలు, సలహాలు కోరారు.

**రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ప్రాసెసింగ్ సిస్టమ్** (RBPS):

ఉద్యోగులు రిటైర్ అవుతున్నప్పుడు పెన్షన్, ఇతర రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మంజూరు కోసం వేరు వేరు దరఖాస్తులు పెట్టవలసి రావడం, వాటి మంజూరుకు శాఖాధిపతులవద్ద అనుమతులు పొందడంలో తీవ్ర జాప్యం జరుగుతున్న నేపథ్యంలో పదవీ విరమణ అనంతరం రావలసిన ప్రయోజనాలు సకాలంలో పొందలేక పోతున్నారు. తమ దరఖాస్తు ఏ స్థాయిలో ఉన్నదో తెలియక, రావలసిన ప్రయోజనాల కోసం ఆఫీస్‌ల చుట్టూ పదే పదే తిరగాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో నిర్ణీత కాలంలో మొత్తం రిటైర్‌మెంట్ ప్రయోజనాలు ఏక కాలంలో పొందే విధంగా అన్ని ప్రక్రియలను డిజిటలైజేషన్ చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. డైరక్టర్ ఆఫ్ ట్రజరీస్ (DTA), పే & అకౌంట్స్ విభాగం(PAO), డైరక్టర్ ఆఫ్ స్టేట్ ఆడిట్ (DSA), APGLI, APCFSS, GAD మరియు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (PAG) విభాలన్నిటిని అనుసంధానిస్తూ మొత్తం ప్రక్రియ పూర్తి అయ్యేలా ఆన్‌లైన్ అప్లికేషన్ రూపొందించారు.

**ప్రధాన ఉద్దేశ్యాలు :**

1) దరఖాస్తు చేయడం నుండి మంజూరు వరకు మొత్తం పెన్షనరీ బెనిఫిట్స్ ప్రక్రియలన్నిటిని సౌకర్యవంతంగా, సమర్ధ వంతంగా ఉండేలా పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్ చేయడం.
2) ఉద్యోగి రిటైర్‌మెంట్‌కు 2 సంIIలకు ముందే పూర్తి స్థాయిలో ఎటువంటి అంతరాయలు లేకుండా సర్వీస్ వెరిఫికేషన్ పూర్తి చేయడం.
3) పెన్షన్‌తో బాటు పిఎఫ్ ఫైనల్ విత్‌డ్రాయల్, ఏపిజిఎల్ఐ మరియు జిఐఎస్ ఫైనల్ క్లయిములు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అన్నిటికి ఒకే అప్లికేషన్ ద్వారా దరఖాస్తు చేసే అవకాశం.
4) ఉద్యోగులు, స్టేక్ హోల్డర్స్ అందరికీ డిజిటల్ సైన్ చేసిన పెన్షన్ పేమెంట్ ఆర్డర్ (PPO), గ్రాట్యూటీ పేమెంట్ ఆర్డర్ (GPO) మరియు కమ్యుటేషన్ పేమెంట్ ఆర్డర్ (CPO) ఉత్తర్వులు అందుబాటులో ఉంచడం.
5) విరుద్ధతలను పరిష్కరించడానికి మరియు ఖచ్చితమైన డాక్యుమెంటేషన్‌ను నిర్ధారించడానికి ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ మాడ్యూల్.
6) రిటైర్మెంట్ ప్రయోజనాలను నిర్ణీత సమయంలో మంజూరు చేసి చెల్లించే విధంగా ప్రక్రియ రూపకల్పన.
7) ఉద్యోగులు మరియు స్టేక్‌హోల్డర్ల సమస్యలను మరియు ఫిర్యాదులను సత్వరం పరిష్కరించడానికి గ్రీవెన్స్ రెడ్రెస్ల్ మాడ్యూల్ ఏర్పాటు.

**పెన్షన్ మంజూరు విధానం** (Workflow) :




**జిపిఎఫ్ ఫైనల్ విత్‌డ్రాయల్** (Workflow):




**ఏపిజిఎల్ఐ / జిఐఎస్ ఫైనల్ క్లయిమ్** (Workflow):




**లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ఆఫ్ ఎరండ్ లీవ్** (Workflow):



**ఫారిన్ సర్వీస్ ఉద్యోగుల ప్రయోజనాలు (Workflow):**




**RBPS ప్రయోజనాలు:**

1) రిటైర్‌మెంట్ సమయానికి పదవీ విరమణ ప్రయోజనాలు అందుతాయి.
2) ఒకే దరఖాస్తు ద్వారా అన్ని ప్రయోజనాలు మంజూరు.
3) ఎప్పటికప్పుడు మంజూరు అయిన బెనిఫిట్స్ 'నిధి' యాప్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు.
4) ప్రతి సంవత్సరం యాన్యువల్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ ట్రెజరీకి వెళ్లకుండానే మొబైల్‌లో 'నిధి' యాప్ ద్వారా సబ్‌మిట్ చేయవచ్చు.

**గవర్నమెంట్ ప్రావిడెంట్ ఫండ్ (GPF) :**

ప్రభుత్వ ఉద్యోగులు జిపిఎఫ్ సబ్‌స్క్రిప్షన్ పెంచుకోవడానికి లేదా తగ్గించుకోవడానికి, పిఎఫ్ లోన్‌లు, పార్ట్ ఫైనల్స్, తాత్కాలిక అడ్వాన్స్‌లు పొందడానికి వీలుగా ఈ అప్లికేషన్ తయారు చేసారు.

**నెలవారీ చందా తగ్గింపు లేదా పెంపు (Workflow):**




**పిఎఫ్ లోన్‌లు, పార్ట్‌ఫైనల్స్ మంజూరు (Workflow):**




**ఫారిన్‌సర్వీస్ ఉద్యోగులపిఎఫ్‌లోన్‌లు, పార్ట్‌ఫైనల్స్ (Workflow):**




**GPF అప్లికేషన్ ప్రయోజనాలు :**

1) ఉద్యోగి పిఎఫ్ లోన్‌లు, పార్ట్‌ఫైనల్స్, తాత్కాలిక అడ్వాన్స్‌లు సత్వర మంజూరుకు చెల్లింపుకు అప్లికేషన్ ఉపయోగ పడుతుంది.
2) ఉద్యోగి ఖాతాలో ఉన్న నిల్వలను, చెల్లింపులను ఎప్పటి కప్పుడు చెక్ చేసుకునే సదుపాయం కలుగుతుంది.
3) అధిక చెల్లింపులు, నెగిటివ్ బ్యాలెన్స్‌లు, అకౌంట్ లోపాలు లేకుండా నిరోధించవచ్చు.
4) నిధి, సిఎఫ్ఎంఎస్, పేరోల్ సిస్టమ్ మరియు ఏజి ఆఫీస్‌ల సాఫ్ట్‌వేర్‌ల మధ్య సమన్వయంతో వేగంగా మంజూరు.

పెన్షన్, పిఎఫ్ రెండు అప్లికేషన్‌లు డిజిటలైజేషన్ ద్వారా ఉద్యోగి రిటైర్‌మెంట్ ప్రయోజనాలు వీలైనంత త్వరగా అందే అవకాశం ఉంది. ఈ క్రింది అంశాలు కూడా జోడించినట్లయితే ఆన్‌లైన్ అప్లికేషన్ విధానం ఉద్యోగులకు మరింత సౌకర్యవంతంగా మారే అవకాశం ఉంది.

**ఈ-సర్వీస్ రిజిస్టర్ పునరుద్ధరించాలి :**

ఉద్యోగులు రిటైర్‌మెంట్ అనంతరం సర్వీస్ పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్, రిటైర్‌మెంట్ / డెత్ గ్రాట్యూటీ, కమ్యుటేషన్ వంటి పెన్షనరీ బెనిఫిట్స్ ఆథరైజ్ చేయుటకు ఉద్యోగుల సర్వీసు రిజిస్టరు ఏజి వారికి భౌతికంగా పంపవలసి ఉంటుంది. పెన్షన్ దరఖాస్తు ఆన్‌లైన్‌లో, సర్వీసు రిజిస్టరు పోస్టల్ ద్వారా పంపడం వల్ల అవి రెండూ ఏకకాలంలో ఏజి ఆఫీస్‌కు చేరవు. దీనివల్ల పెన్షన్ మంజూరులో సమస్యలు తలెత్తే ప్రమాదముంది. 'నిధి' పోర్టల్‌లో ఉద్యోగి సర్వీస్ రిజిస్టర్ అప్‌లోడ్ చేస్తే సర్వీస్ రిజిష్టర్ భౌతికంగా పంపవలసిన అవసరం ఉండదు. పైగా అప్లికేషన్‌లోని అంశాలను సర్వీస్ రిజిస్టర్‌తో అక్కడికక్కడే చెక్ చేసుకుని పెన్షన్ వెంటనే మంజూరు చేసే అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి అందరికీ ఉపయుక్తంగా ఉండేలా గతంలో ప్రారంభించిన ఈ-సర్వీస్ రిజిస్టర్ పునరుద్ధరించాలి.

**కుటుంబ సభ్యుల వివరాలు మాస్టర్ డేటాలో పొందుపరచాలి:**

మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఫ్యామిలీ పెన్షన్, డెత్ గ్రాట్యుటీ వంటి ప్రయోజనాలు కల్పించడంలో అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. కొన్ని సందర్భాలు కుటుంబ సభ్యులు, వారిలో ఎవరు అర్హులు అని నిర్ణయించడంలో న్యాయపరమైన వివాదాలు కూడా ఎదరవుతున్నాయి. ఈ నేపథ్యంలో అర్హులైన ఉద్యోగి వారసులకు పెన్షన్ ప్రయోజనాలు అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఈ సమస్యను నివారించడానికి ఉద్యోగుల కుటుంబ సభ్యుల వివరాలు నిధి పోర్టల్‌లోని ఉద్యోగుల మాస్టర్ డేటాలో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. దీనివల్ల ఉద్యోగి సర్వీస్‌లో మరణించినా లేక రిటైర్‌మెంట్ తదుపరి మరణించినా అర్హులైన వారసులను వెంటనే గుర్తించి వారికి పెన్షన్ తదితర ప్రయోజనాలు కల్పించేందుకు వీలు కలుగుతుంది.

**సెలవు వివరాలను నిధి పోర్టల్‌లో నమోదు చేయాలి :**

ఉద్యోగుల ఎరండ్‌లీవు, హాఫ్ పే లీవు వంటి సెలవులు వివరాలను 'నిధి' పోర్టల్‌లో నమోదు చేసే అవకాశం ఉండాలి. సరెండర్ లీవ్, మెడికల్ లీవు తదితర సెలవుల మంజూరుకు దరఖాస్తు చేసేందుకు, వాటిని మంజూరు చేయడంతో బాటు చెల్లింపుకు వీలుగా ఉండేలా ఒక ఐ.టి. అప్లికేషన్ డెవలప్ చేయాలి. 'నిధి' పోర్టల్‌లో నమోదు చేసే అవకాశం కల్పించాలి.

**జడ్‌పిపిఎఫ్ కూడా ఆన్‌లైన్ చేయాలి:**

ప్రభుత్వ ఉద్యోగుల జిపిఎఫ్ మాదిరిగానే పంచాయతీరాజ్ ఉద్యోగులు తమ జడ్‌పిపిఎఫ్ ఖాతాలనుండి పిఎఫ్ లోన్‌లు, పార్ట్ ఫైనల్స్ మరియు ఫైనల్ పేమెంట్లు పొందే విధంగా కూడా ఒక ఐటి అప్లికేషన్ రూపొందించాలి. అన్ని జిల్లా పరిషత్ పిఎఫ్ కార్యాలయాలను దానికి అనుసంధానించాలి.

ప్రభుత్వం చేపడుతున్న ఈ డిజిటలైజేషన్ కార్యక్రమం ఎటువంటి అంతరాయాలు లేకుండా ముందుకు సాగితేనే ఉద్యోగులకు ప్రయోజనం. రాష్ట్రంలో టెక్నాలజీ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు వీలైనంత త్వరగా అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆశిద్దాం.

# సమాజంలో స్త్రీ పాత్ర



రెడ్డి మోహనరావు
యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి



ఆధునిక సమాజంలో స్త్రీ పాత్ర అత్యంత క్రియాశీలకమైనది స్త్రీ లేకుండా సమాజం, కుటుంబం, సృష్టి కూడా లేదు. కుటుంబానికి తల్లి ప్రధానం ఇంటిని చూసి ఇల్లాలు గురించి చెప్పవచ్చుని మాట స్త్రీని ఇంటి సేవకు పరిమితం చేసింది.సమాజం స్త్రీని బాల్యంలో తండ్రి పైన, యవ్వనంలో భర్త పైన, వృద్ధాప్యంలో కొడుకు పైన ఆధార పడేటట్టు చేసింది.

**ఆదిమ సమాజంలో స్త్రీ:**

ఆదిమ సమాజంలో స్త్రీ తన సంతానాన్ని కాపాడి వారిలో ఐక్యతను కల్పించి కుటుంబ యజమానిగా ఉండే విధంగా మాతృ స్వామిక కుటుంబ వ్యవస్థ ఉండింది.

**మధ్యయుగంలో స్త్రీ:**

ఈ కాలంలో పరదా విధానము, బాల్యవివాహాలు, సతీసహ గమనం, వంటి దురాచారాలు స్త్రీ స్థితిని దిగజార్చాయి. వస్తు ఉత్పత్తిలో వెనుకబడి ఉండటంతో స్త్రీని ఇంటికి పరిమితం చేసి యాజమాన్యం మగవారికి కట్టిపెట్టి స్త్రీని నామమాత్రం చేసింది. మగవాడి విజయం వెనక స్త్రీ ఉందని చెప్పే మాట వెనుక ఎవరి ప్రయోజనం దాగి ఉందో అర్థమవుతుంది.

ఇటువంటి పరిస్థితుల్లో 19వ శతాబ్దంలో సావిత్రిబాయి పూలే మహిళల చదువుతోనే సమాజ అభివృద్ధి సాధ్యం అని నమ్మి మొదటి మహిళా టీచర్ గా అవుతారమెత్తి బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా అభ్యున్నతికి కారకులైనారు.

**విద్యా వ్యాప్తిలో స్త్రీ పాత్ర:**

పిల్లలకు సహనంతో వారికి నచ్చినట్లు బోధించేది స్త్రీ. 2023-24సం"లో ప్రభుత్వ పాఠశాలలో పురుష ఉపాధ్యాయులు 57%, మహిళా ఉపాధ్యాయులు 43% ఉంటే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు 53.3% ఉన్నారు. అంటే ప్రైవేటు పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులే అధికము.

**పరిపాలన వ్యవహారాల్లో స్త్రీ:**

పరిపాలనలో స్త్రీల పాత్ర క్రియాశీలకమైనది 73-74వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ సంస్థల్లో 33% సీట్లు మహిళలకు రిజర్వ్ చేశారు. స్త్రీల చేతిలో పరిపాలన ఉంటే విషయం విద్య, ఆరోగ్యము, పారిశుద్ధ్యము వంటి సామాజిక అంశాలకు ప్రాధాన్యత ఉంటుంది. కానీ ఆచరణలో మహిళా ప్రజాప్రతినిధులను నామమాత్రం చేసి పురుషాధిక్యత మహిళల హక్కులను చేజిక్కించుకుంది. పార్లమెంటులో మహిళల ప్రపంచ సరాసరి 27% ఉంటే భారతదేశంలో మహిళల ప్రాతి నిధ్యం 13.14% మాత్రమే. పార్లమెంట్లో, అసెంబ్లీలో మహిళలకు 33 శాతం సీట్ల మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో ఆమోదం పొందినది కానీ అమలు డీలిమిటేషన్ తర్వాత అంటే 2029 జనరల్ ఎలక్షన్ వరకు వాయిదా వేశారు. 18వ లోక్‌సభలో 543 స్థానాలలో మహిళలు కేవలం 74మంది మాత్రమే ఎన్నుకోబడినారు. 1996లో మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెడితే 2023 సెప్టెంబర్ 1న ఆమోదం పొందింది 33% సీట్లు రిజర్వేషన్ అమలు చేయడానికి 33 సంవత్సరాలు పట్టింది.

**స్త్రీలపై లేబర్ కోడ్ ప్రభావం:**

పని గంటలు పెంపు, రాత్రి షిఫ్ట్‌లలో మహిళలతో పని చేయించడం ద్వారా లేబర్‌కోడ్‌లో పురుషులతో సమానంగా మహిళలకు అవకాశం కల్పిస్తున్నామని చెప్పడంలో (కార్పొరేట్) ఎవరు ప్రయోజనం దాగి ఉందో అర్థం చేసుకోవచ్చు. తక్కువ వేతనంతో మహిళ శ్రమను దోచుకోవడంలో భాగంగానే ఈ లేబర్ కోడ్ రావడం జరిగింది. ఇది పరిశ్రమలకే పరిమితంగాక విద్యా సంస్థలకు మిగిలిన అన్ని రంగాలకు విస్తరించే అవకాశం ఉంది.

సమాజం అభివృద్ధి చెందాలంటే స్త్రీలకు పురుషులతో సమాన అవకాశాలు, స్వేచ్ఛ మరియు గౌరవం కల్పించాలి. స్త్రీ సాధికారికత తోనే సమాజ శ్రేయస్సు సాధ్యం. మహిళను రెండవ తరగతి పౌరులుగా చూసే విధానాలు పాలకవర్గాలు అమలుచేస్తున్నాయి. దేశంలో, రాష్ట్రంలో పాలక, ప్రతిపక్షాలు రకరకాల ధర్మాల పేరుతో మహిళలను కించపరుస్తూ మాట్లాడుతున్న సందర్భాలు ఉంటు న్నాయి. ఇది సాధారణ ప్రజానీకం మీద ప్రభావితం చేస్తుంది. స్త్రీపురుషులు ఇద్దరూ సమానం అనే భావాన్ని చిన్ననాటి నుండే పిల్లలకి నేర్పే బాధ్యతలు ఉపాధ్యాయులు తీసుకోవాలి. కుటుంబంలో కూడా స్త్రీ పురుష భేదం లేని ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలి.

(చిన్న కథ)

# కష్టం విలువ



ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా

అది ఏలూరు జిల్లా భీమడోలు తాలూకా, కైకరం గ్రామం. ఒరేయ్ చింటూ బారెడు పొద్దెక్కింది లేవరా అంటూ పొద్దున్నే నిద్ర లేపింది అమ్మ. సెలవులే కదమ్మా కాసేపాగి లేస్తాలే అంటూ మారాం చేసాడు చింటూ. బావ ఇందాకే వచ్చి నువ్వు లేవలేదని తిరిగి వెళ్ళాడురా అనగానే అయ్యో వెళ్ళిపోయాడా అంటూ చటుక్కున లేచి కూర్చున్నాడు. గబ గబా పళ్ళు తోమి, స్నానానికి పరిగెత్తాడు., బయటకు వచ్చి బట్టలు వేసుకుని పాలు తాగి అమ్మా బాయ్ కళ్యాణి అత్తయ్య వాళ్ళింటికి వెళ్తున్నా ఆడుకోటానికి అంటూ బయలుదేరాడు చింటూ.

ఆగరా ఈ గిన్నె అత్తయ్య వాళ్ళది మొన్న గోరింటాకు రుబ్బి పంపించింది ఇచ్చేసెయ్యి అంటూ చిన్న గిన్నె చేతిలో పెట్టింది అమ్మ. సరే అంటూ పరుగెత్తాడు నేరుగా అత్తయ్య వాళ్ళింటికి అత్తయ్య మొన్న నువ్వు గోరింటాకు పంపించావంటగా బావతో ఇదుగో ఆ గిన్నె అంటూ అత్తయ్య చేతికి ఇచ్చాడు చింటూ.

అత్తా, అత్తా బావ ఎక్కడ అని అరుచుకుంటూ ఇంట్లోకి వెళ్లాడు. బావని మీ మావయ్య అలా పచారి కొట్టుకి పంపించారు. రా వచ్చేస్తాడు కూర్చో అంది అత్తయ్య. బావ ఎప్పుడొస్తాడు అత్తా మేము ఆడుకోవాలి అని చింటూ అంటుంటే వచ్చేస్తాడురా ఈలోపు నువ్వు టిఫిన్ చెయ్యి అంటూ నీకు గారెలు అంటే ఇష్టం కదురా చింటూ తిను అని గారెలు పెట్టింది. అత్తయ్య.

“ఐ గారెలు నాకు బాగా ఇష్టం ఇవంటే అంటూ తినసాగాడు చింటూ. మీ కళ్యాణి అత్తయ్య చాలా చాలా మంచిదిరా అంటూ అత్తయ్య గురించి ఎప్పుడూ అమ్మ చెప్పే మాటలు గుర్తొచ్చాయి చింటూకి. గారెలు చాలా బాగున్నాయి అత్తయ్యా అని చింటూ అన్న మాటలకి తెగ సంతోష పడింది అత్తయ్య. ఇంతలో బావ రానే వచ్చాడు. అమ్మా నేనూ, చింటూ ఆడుకుంటాం అనేసరికి బయట ఎండ ఎలా ఉందో చూసారా పొద్దున్నే ఇంటిపట్టున ఉండి నీడలో ఆడుకునే ఆటలు ఆడుకోండి, సాయంత్రం చల్లబడ్డాక అప్పుడు బయటికి పంపిస్తాను మిమ్మల్ని అంది అత్తయ్య.

సరే అత్తా అంటూ ఐతే నేనూ బావా కేరమ్ బోర్డు ఆడుకుంటాం అన్నాడు చింటూ. ఆట మొదలుపెట్టారు ఇద్దరూ, ఈలోపల బావ స్నేహితులు జహీర్, అమిత్ వచ్చి మేము కూడా ఆడతాం అన్నారు. ఇలా నలుగురు ఆటలో పడిపోయారు. ఇదుగో ఈ సబ్జా గింజల నీళ్లు తాగండి వేడి చెయ్యకుండా ఉంటుంది అందరికీ అంటూ నలుగురికి నాలుగు గ్లాసులు ఇచ్చింది అత్తయ్య. ఈలోగా రోళ్లకి కక్కు కొడతాం అని అరుచుకుంటూ ఒక తాత అత్త వాళ్ళ వీధిలోకి వచ్చాడు. అత్తయ్య ఆ తాతని లోపలికి పిలిచింది రోలుకి కక్కు కొడతావా తాతా అని అడిగింది.

ఆ కొడతానమ్మ అన్నాడు తాత. ఏమి ఇవ్వమంటావు అని అడిగితే చూసి ఇవ్వు తల్లీ అని నెత్తి మీదున్న సామానులు దించుకున్నాడు. అత్తయ్యా కక్కు అంటే ఏమిటి ఇపుడు అది అవసరమా అని అడిగాడు చింటూ అత్తయ్య ని పెద్ద ఆరిందలా.

అవున్రా చింటూ అవసరమే రోలుకి కక్కు కొడితేనే దాన్లో రుబ్బేవి మెత్తగా కాటుకలాగా వస్తాయి అంది అత్తయ్య. తాత ఎలా కక్కు కొడతాడో చూద్దాం అనుకుంటూ కేరమ్ బోర్డు పక్కకి తోసేసి రోలు దగ్గరికి చేరారు పిల్లలు నలుగురూ.

సుత్తి, శానంతో తాత చక్కగా కక్కు కొట్టటం చూసి ముచ్చట పడ్డారు పిల్లలు. పని అయిందమ్మ ఏదో నీకు తోచింది ఇస్తే పోయొస్తా తల్లీ అంటూ చేతులు కడుక్కున్నాడు తాత. ఇస్తా కానీ కాస్త అన్నం పెట్టనా తింటావా తాతా అని అడిగింది అత్తయ్య.బువ్వ పెడతానంటే కాదంటానా తల్లీ పెట్టమ్మా అనుకుంటూ నేల శుభ్రం చేసుకుని కింద కూర్చున్నాడు తాతయ్య.

అరిటాకు కోసి అన్నం పెట్టింది అత్తయ్య, పాపం ఎంత ఆకలి మీద ఉన్నాడో ఆవురావురు మంటూ తిన్నాడు తాత కడుపు నిండిందా తాతా అని అడిగారు పిల్లలు. మూడు రోజులు అయింది బువ్వ తిని అని తాత అనేసరికి బాబోయ్ మూడు రోజులా మేము ఐతే మూడు నిముషాలు కూడా ఆగలేము అన్నాడు చింటూ.

పకపకా నవ్వాడు తాత. ఇంతలో తాతకి కొన్ని డబ్బులు తెచ్చి ఇచ్చింది అత్తయ్య. వస్తా తల్లీ అనుకుంటూ, లేచాడు తాత, అమ్మా నా కడుపు నింపావు. ఈరోజు నాకు పని ఇచ్చావు. నిన్ను ఒకటి అడగనా తల్లీ అన్నాడు తాత.అడుగు తాతా ఏమి కావాలో అంది అత్తయ్య. కాస్త బువ్వ ఉంటే ఆకులో పెట్టిస్తావా తల్లీ, ఇంటి కాడ మా ముసల్ది కూడా ముద్ద తిని మూడు రోజులయింది అని తాత మాటలు వినేసరికి అందరికీ ఏడుపు వచ్చేసింది.

అయ్యో అదెంత భాగ్యం ఉండు తాత అన్నం మూట కట్టిస్తాను అంది అత్తయ్య. ఇంట్లోంచి అన్నం, కూర తెచ్చి, తాత కిచ్చింది. మూట తీసుకొని బయలుదేరాడు తాత. బాయ్ తాతయ్య అన్నారు పిల్లలు నవ్వుతూ, చూసారా పిల్లలూ ఆ తాత ఈ వయసులో కూడా ఎంత కష్ట పడుతున్నాడో, పట్టెడు అన్నం కోసం, తన వాళ్ళ కోసం, ఇప్పటికయినా అన్నం విలువ తెలిసిందా మీకు అనేసరికి పిల్లలు అందరూ అత్తయ్య రోలుకి కక్కు ఎందుకు కొట్టించిందో, ఆ పనికి ఆ తాతని ఎందుకు పిలిచిందో అర్థం అయింది.

చింటూకి మాత్రం అమ్మ ఎప్పుడూ తనతో మీ అత్తయ్య మనసు చాలా మంచిది రా అనే మాటలే గుర్తొచ్చాయి. సరే అత్తయ్య మళ్ళీ వస్తాను మా ఇంటికెళ్లి అన్నం తినేసి టాటా అనుకుంటూ బయలు దేరాడు చింటూ. ఇదిగో ఈ కరివేపాకు తీసుకెళ్ళు ఉదయాన్నే మీ మామయ్య కోశారు అంటూ కరివేపాకు గిన్నెలో పెట్టి చింటూ చేతికిచ్చింది. మళ్ళీ ఈ గిన్నె తీసుకెళ్లాలి అత్తయ్య ఏదో ఒకటి ఇస్తూనే ఉంటావా, మా మంచి అత్తయ్య అని అత్తయ్య బుగ్గ మీద ముద్దు పెట్టి కక్కు కొట్టటానికి వచ్చిన తాత గురించి ఇక్కడ జరిగింది అంతా అమ్మకి అర్జెంటుగా చెప్పాలి బాయ్, బాయ్ అనుకుంటూ కరివేపాకు గిన్నెతో ఇంటికి బయలుదేరాడు చింటూ.

# లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశం



ఎన్.వెంకటేశ్వర్లు
యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

★ ఒరులేయవి యొనరించిన నరవర యప్రియంబు తనమనంబునకగు తానొరులకు నవిసేయకునికి పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్ -మహాభారతం (ఎదుటివారు తనని ఏమి అంటే ఇబ్బంది పడతామో ఆ పని ఎదుటివారి కలిగించకుండా ఉండటమే సరైన ధర్మం).

★ నీ చుట్టూ ఉన్న ప్రజలందరికీ మంచి చేస్తూ కరుణ, దయతో కలిగి ఉండాలి – ఖురాన్.

★ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించవలెను – బైబిల్

★ సత్యం, ప్రేమ, అహింస, మానవ గౌరవంతో ముడిపడిన విశ్వవ్యాప్త ధర్మం – గాంధీజీ.

★ మానవ గౌరవం, సమానత్వం, స్వేచ్ఛను ప్రోత్సహించేదై ఉండాలి – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

★ మతం సత్యాన్ని అంగీకరిస్తుంది. గుడ్డి నమ్మకాలను కాకుండా హేతువుని స్వతంత్ర అనుభవాన్ని ప్రోత్సహిస్తుంది. అన్ని మతాల అంతిమ లక్ష్యం పరమాత్మలో ఆత్మ విలీనం – స్వామి వివేకానంద.

★ అణిచివేతకు గురవుతున్న ఒక జీవి విడిచే నిట్టూర్పు. హృదయ రహిత ప్రపంచానికి హృదయం. ఆత్మరహిత పరిస్థితులకు ఆత్మ. ప్రజల పాలిట మత్తుమందు..(నిజమైన బాధలు, అణిచివేత నుండి ఉపశమనం కోసం ప్రజలు ఆశ్రయించే ఒక సాధనం) – మార్క్స్.

★ భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాతంత్ర, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకుంటాము – రాజ్యాంగం.

వీటి అన్నిటి సారాంశం మతం వ్యక్తిగతం లేదా వారి నమ్మే నమ్మకాల జీవన విధానం.

### ఏం జరుగుతుంది

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో ప్రధాన ఉగ్రదాడులు...

అమెరికాలో 2001 సెప్టెంబర్ 11న ఉగ్రవాదుల దాడులు 3000 మంది పైగా మృతి. 2008లో ముంబైలో దాడులు 200 మంది పైగా మృతి. ఇరాక్‌లో యాజిద్ కమ్యూనిటీ హాల్ పై దాడి 756 మంది మృతి. పాకిస్తాన్ పెషావర్‌లో పాఠశాలపై ఉగ్రదాడులు 132 మంది పిల్లలతో సహా 140 మంది మృతి.

ఫ్రాన్స్‌లో నేషనల్ స్టేడియం వెలుపల ఉగ్ర దాడులు 75 మంది మృతి. కాకుండా ఆఫ్ఘనిస్తాన్‌లో కారు బాంబు పేలుళ్లు ఇరాన్‌లో శరన్ మసీదుపై ఉగ్రదాడి. ఆఫ్ఘనిస్తాన్‌లో బాంబు పేలుడు, ఆత్మహత్య దాడి వందలాది మంది మృతి. పాకిస్థాన్లో బాంబు దాడి పర్యాటకులు మృతి. పహల్గాంలో పర్యటకులపై దాడి. సిరియాలో అంతర్యుద్ధం వందలాది మంది మరణం. ఇరాన్, ఇరాక్‌లో మారణ హోమం, ఉగ్రవాదుల దాడితో అల్లకల్లోలం. బంగ్లాదేశ్‌లో అంతర్యుద్ధం. రెండు మతాల మధ్య ఘర్షణ యువకుడు మృతి. మణిపూర్‌లో మారణహోమం. ఈ దాడులన్నిటిలో మేమే చేసామని కొన్ని ఉగ్ర సంస్థలు ప్రకటన చేసుకున్నాయి.

ఇలాంటి ఉగ్రదాడులు జరిగిన ప్రతి సందర్భంలోనూ హిందువులపై ముస్లింల దాడి, ముస్లింలపై హిందువుల దాడి. ముస్లింలపై ముస్లింల దాడి. క్రైస్తవులపై ముస్లింల దాడి. ముస్లింలపై క్రైస్తవుల దాడి. క్రైస్తవుల పై క్రైస్తవుల దాడి. క్రైస్తవులపై హిందువుల దాడి. హిందువులపై క్రైస్తవుల దాడి అని సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా విస్తృతమైనటువంటి ప్రచారాలు జరుగుతున్నాయి.

నిజంగా ఒక మతం మీద మరొక మతం వారు దాడి చేసి చంపేశారా ఇది నిజమా... మతాన్ని నమ్ముకున్న వాళ్ళు, మతం పట్ల విశ్వాసం ఉన్నవాళ్లు, సమస్యలు పరిష్కారానికి అతీత శక్తి మీద విశ్వాసం ఉన్నవారు ఈ పని చేస్తున్నారా? లేదు లేదు. ఒకసారి చెక్ చేసుకోవాలి. ఈ సంఘటలు అన్ని చెబుతున్నది ఉగ్రవాదానికి మతం, మానవత్వం ఉండదు. ఉన్మాదం మాత్రమే ఉంటుంది.

ప్రేమ, కరుణ, దయ, ఎదుటివారిని ప్రేమించడం, అవకాశం ఉన్నచోట, అవసరం ఉన్న చోట సహాయపడటం కదా అన్నిమతాలు చెప్పినది, వివిధ తత్వవేత్తలు ప్రబోధించింది ఏమిటి? జరుగుతున్నది ఏమిటి?

### ప్రకృతిలో....

ఆనాటి మానవుడు ప్రకృతిలో వచ్చే వర్షం, వరదలు,ఉరుములు, మెరుపులు, నిప్పు, ప్రళయాగ్ని ఎందుకు వస్తాయో తెలుసుకోలేని అజ్ఞానం నుండి ప్రకృతి తనపై దాడి చేస్తున్నదని భావించాడు. ప్రకృతిని ఆరాధిస్తే, ప్రకృతిని ప్రసన్నం చేసుకుంటే తనకు మంచి జరుగుతుందని విశ్వాసం నేర్పరచుకున్నాడు. ఇప్పటికీ కొన్ని గిరిజన తెగలలో ప్రకృతి శక్తులు ఆరాధించడం గమనించవచ్చు. ఏమైనా నమ్మకం, విశ్వాసం ద్వారా ఏర్పడింది మతం. నమ్మకం, విశ్వాసం నిర్దిష్ట దైవిక శక్తిని పూజించే మార్గం. కరుణ, దయ, ఎదుటివారిని ప్రేమించడం, సహాయపడటం మతం యొక్క లక్ష్యం.

### ఎందుకు ఇలా...

మతం పుట్టుకలోగాని, మతంలోగాని ఎక్కడా అరాచకం లేదు. ఎదుటివారిని చంపాలని, కులం పేరుతో వివక్షత చూపాలని, బాంబులతో, మారణాయుదాలతో మనుషులను చంపాలని, పొరుగువారిని అనుమానపు చూపులు చూస్తూ కించపరచడం చేయాలని, పిల్లలను చంపడం, ద్వేషించే వారికి భోజనం నీరు మందులు అందకుండా చేయడం ఏ మతంలో ఉంది. చెప్పండి... ఎక్కడా లేదు.. మధ్యలో ఇలాంటి అరాచక అంశాలను ఎవరు చేర్చారు. ఎందుకు చేర్చారు. ఎవరి ప్రయోజనం దాగివుందో ఆలోచించాలి. ప్రకృతితో ముడిపడి ఉన్న భావాలు, నమ్మకాలను ఎందుకు కలుషితం చేశారో తెలుసుకోవాలి. ఇంటికే పరిమితము కావాల్సిన మత నమ్మకంను ఎందుకు రోడ్డుమీదకు తీసుకువచ్చి అరాచకం సృష్టిస్తున్నారో స్పష్టత రావాలి. నరకండి, చంపండి, పొడవండి అనేది ఉన్మాదం. మతాన్ని ఉపయోగించుకొని ఉన్మాదం రెచ్చకొట్టే రాజకీయ విధాన ఫలితమే నేటి సమస్యలకు మూలం అని అర్థమవుతుంది.

మతానికి, రాజకీయ ప్రయోజనంని కలగపులగం చేసే మతోన్మాదంని అందరం వ్యతిరేకించాలి. ఈ అరాచకాలన్నీ మతోన్మాద శక్తుల పని, అది మైనారిటీ లేదా మెజారిటీ ఏ మతోన్మాదాన్ని అయినా వ్యతిరేకించాలి.

### ఏమి జరగాలి

మతం వ్యకిగత నమ్మకం. ఆత్మ, పరమాత్మల మధ్య సంబంధం. నమ్మకం, విశ్వాసం మీద ఆధారపడి ఎవరికి ఇష్టమైన భావాలను ఆచరించవచ్చు. ఆమాటకి వస్తే పరమాత్మ ఎవరో తెల్సుకోవాలసింది ఆత్మ మాత్రమే కదా...మధ్యలో ఎవరి జోక్యం,రాజకీయం ఉండకూడదు. సమాజంలో అందరం కలిసి జీవిస్తూ మతం నమ్మకాన్ని ఇంటికి పరిమితం చేసుకొని రాజ్యాంగ పీఠిక ను అమలుచేయాలి. నమ్మకం ఏదైనా సమిష్టి పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి. అనుభవం కూడా ఇదే కదా.....

# మహోన్నత వ్యక్తి మైనేని వెంకటరత్నం

"అమృతం కురిసిన రాత్రి" కవితా సంపుటి చదువుతూ ఉంటే ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో, అంతకంటే ఎక్కువగా అమృతవల్లూరులో జన్మించిన "మైనేని వెంకటరత్నాన్ని" తలచుకుంటే ఆనందంగా ఐక్య ఉపాధ్యాయ కార్యకర్తలకు ఉంటుంది అనేది వాస్తవం.. చిన్న పల్లేటూరులో జన్మించి, తన తండ్రి ద్వారా సమాజ అభివృద్ధిలోనే మన అభివృద్ధి దాగి ఉంటుంది అని చిన్ననాడే గ్రహించిన మైనేని ఆ స్ఫూర్తితో పెరిగి, ఉపాధ్యాయ వృత్తి చేపట్టడం జరిగింది. చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలు పుణికిపుచ్చుకున్న మైనేని తన లక్ష్యాన్ని సాధించడానికి, సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి తన కలం, గళం ద్వారా, అవిరళ కృషి చేశారు.

చారిత్రక ఆవశ్యకత దృష్ట్యా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌లో తొలి తరం నాయకుడుగా కీలక పాత్ర పోషించారు. కబడ్డీ క్రీడాకారుడుగా, కవిగా, రచయితగా తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశంతో రేయింబవళ్లు పనిచేసిన మైనేని, ఆనాడు యుటిఎఫ్ బలహీనంగా ఉన్న నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించి, యుటియఫ్‌ను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు..



ముఖ్యంగా చిన్న తనం నుంచే అభ్యుదయ సాహిత్యం పట్ల మక్కువ ఉండుటచే అనేక కథలు, గేయాలు రాసి, నాటక ప్రదర్శన నిర్వహించారు.. సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలను పారద్రోలే విధంగా, సమకాలీన అంశాలపై అవగాహన కలిగించి సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి ఆయన చేసిన కృషి అమోఘం.. వీధి నాటికలు, బాలల గేయాలు రాసి, ప్రదర్శనలు ఇచ్చారు.. దీంట్లో భాగంగానే ఆనాడు ప్రజలను చైతన్యవంతం చేస్తున్నాడు అనే అంశం నచ్చని ఆనాటి పాలకులు, అధికారులు మైనేనిని ఉపాధ్యాయ వృత్తి నుంచి తొలగించారు.. కొంతకాలం తర్వాత ఉపాధ్యాయ వృత్తిలో తిరిగి చేరుట జరిగింది. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించారు. అందరి ఉపాధ్యాయులతో కలిసి మెలిసి ఉండేవారు. అందుచేతనే అందరూ తనవెంటే నిలిచారు. సంఘాన్ని పటిష్టంగా తయారు చేసాడు.

ఆనాడు "యుటియఫ్ త్రయంగా ఏ.వి.యస్, డి.ఆర్, మైనేని" పిలవబడటమే కాదు, సంఘాన్ని రాష్ట్ర నలుమూలల విస్తరింపచేసి, అత్యుత్తమ ఉపాధ్యాయ సంఘంగా తీర్చిదిద్దారు.

ఈయనలో ఉన్న ప్రత్యేకత ఏమిటంటే సమకాలీన అంశాలపై విస్తృతంగా, వినూత్నంగా ఆలోచించే విధంగా ఉపాధ్యాయులను, ప్రజలను విద్యార్థులను చైతన్యం పరచటం. వ్యంగ రచనలో మేటి మైనేని... అందు చేతనే మన ఐక్య ఉపాధ్యాయ పత్రిక వ్యవస్థాపక ఎడిటర్‌గా బాధ్యతలు చేపట్టి, పత్రిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు.

అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర అంశాలతో పాటు విద్యా రంగంలో వస్తున్న పరిణామాలు, ఉపాధ్యాయుల సర్వీస్ మేటర్స్‌పై కూడా పత్రికలో ప్రస్తావిస్తూ, ఉపాధ్యాయులను చైతన్యం పరచటం చేసేవారు... ముఖ్యంగా పత్రికలో ఆర్థిక రంగం అంశాలు, ములుకులు – పలుకులు, కథలు – గేయాలు, మీరు చదివారా..!?, సమస్యాతోరణం వంటి పలు అంశాలను పత్రికలో పొందుపరిచారు.. ముఖ్యంగా అవినీతి అధికారుల్లో గుబులు పుట్టించే " గుసగుసలు" శీర్షిక పత్రికలో అదనపు ఆకర్షణగా నిలిచింది. "జన విజ్ఞాన వేదిక" అధికార పత్రికకు "చెకుముకి" పేరు పెట్టిన ఘనత కూడా మైనేనిదే... యుటియఫ్ సంఘ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారు. కార్యకర్తలు తయారు చేయడంలో, ఉద్యమ శిక్షణా తరగతులు నిర్వహిం చడంలో మైనేని అందెవేసిన చెయ్యి.



ఐ. ప్రసాదరావు
యుటీయఫ్ సీనియర్ నాయకులు

1975 జనవరిలో ప్రారంభించిన మన ఐక్య ఉపాధ్యాయ పత్రికకు ఆయన మరణించే వరకు 1990 వరకూ వ్యవస్థాపక ప్రధాన సంపాదకుడుగా ఉంటూ, పత్రికను అంచెలంచెలుగా అభివృద్ధి పరిచారు.. నేటికీ ఆయన ఒరవడిని అందిపుచ్చుకుంటూ మన నాయకత్వం, సంపాదక వర్గం పత్రికను మరింత బలోపేతం చయడంలో నిమగ్నమై ఉన్నారు.

మన కర్తవ్యం... మైనేని మరణించి 35 సం॥లు పూర్తి అయినా, ఆయన నేటికీ చైతన్య స్రవంతిలా మనకు కర్తవ్య బోధన చేయడం జరుగుతుంది. దీనికి ప్రధాన కారణం ఆయన ఆలోచన విధానం, ప్రశ్నించే తత్వం, ధైర్యం, అంకిత భావం, సమస్యలు పరిష్కారంలో చురుకైన పాత్ర.. ఈ లక్షణాలు నేటి ఉపాధ్యాయులు, కార్యకర్తలు నాయకులు పుణికిపుచ్చుకోవాలి.

నేటి కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైనా, పాలనలో నియంతృత్వ పోకడలు అవలంబిస్తూ, రాజ్యాంగ ఆశయాలకు విరుద్ధంగా పాలన చేయడం పరిపాటిగా మారింది. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే వారిని "అర్బన్ నక్సలైట్లు"గా పిలుస్తూ అభ్యుదయ వాదుల గొంతు నొక్కుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మైనేని స్ఫూర్తితో ముందుకు సాగాలి.

సమకాలీన పరిస్థితులను సరైన దృక్పథంతో అవగాహన చేసుకొని, నేటి పాలకులు అన్నిటికీ "ఒకే, ఒకే విధానాన్ని " అంటున్న భావనలో ఉన్న ఆంతర్యాన్ని అవగాహన చేసుకోవాలి. "భిన్నత్వంలో ఏకత్వం" అనే మూలాన్ని మరవకుండా దేశ ఔన్నత్యాన్ని కాపాడే ప్రయత్నంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌లో సభ్యులుగా ఉన్న మనం అందరం ప్రజాస్వామ్య, సామ్యవాద, లౌకిక భావనతో చైతన్యవంతమైన పాత్ర పోషించాలి..."

యుటియఫ్ రైలు బండి పోతున్నది... పోతున్నది" అనే మన మైనేని గేయం పాడుకుంటూ, సమసమాజ నిర్మాణంలో మనం అందరం కీలక పాత్ర పోషించమే మనం అందరం మైనేనికి ఇచ్చే ఘన నివాళి.

ఐక్య ఉపాధ్యాయ పత్రిక "చదవండి – చదివించండి – చందా దారులుగా చేరండి" అనే నినాదంతో పత్రిక సర్క్యులేషన్ పెంపుదలకు మనం అందరం కృషి చేద్దాం.

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id
ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న** : పిహెచ్ అలవెన్స్ ఏఏ సందర్భాలలో కోత విధిస్తారు.

– చిక్కాల శ్రీను

**జవాబు** : సిఎల్ మినహా మిగిలిన సెలవులలో ఉన్న సందర్భంలో వేసవి, దసరా, సంక్రాంతి సెలవులలోను పిహెచ్ అలవెన్స్ చెల్లించరు.

**ప్రశ్న** : ఆగష్టు 15, జనవరి 26 ఉపాధ్యాయులు హాజరు పట్టిలో సంతకం చేయాలి. బయోమెట్రిక్ వేయాలి అంటున్నారు. సరియైనదేనా?

– ఎం.ఇ.కృపావరం, కట్టమూరు, తూ॥గో॥

**జవాబు** : అవసరం లేదు. ఆ రెండు రోజులు సెలవు దినాలు. కాబట్టి సంతకం చేయాల్సిన అవసరం లేదు. అయితే పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు హాజరు కావాలి.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుని సేవా పుస్తకంలో సెన్సూర్ అని శిక్షా కాలము నమోదు చేయబడినది. దాని వివరము తెలుపగలరు.

–కృష్ణమనాయుడు, విజయనగరం

**జవాబు** : సిసిఏ నిబంధనలలో 9(i) రూల్ ప్రకారం మరియు జిఓ ఎంఎస్ నం.53; తేదీ.04.02.1997 ప్రకారం సెన్సూర్ స్వల్ప దండనగా పరిగణించబడుతుంది. సెన్సూర్ వర్తించిన ఉద్యోగికి ఒక సంవత్సరం కాలం పదోన్నతులకు అర్హత ఉండదు.

**ప్రశ్న** : నేను ఇటీవల ఒక మగబిడ్డను ప్రసవించాను. బిడ్డను వెంటిలేషన్‌పై ఉంచారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ క్లయిమ్ చేయవచ్చా? ఎంత చెల్లిస్తారు? అలానే నా డెలివరీ ఖర్చులను కూడా క్లయిమ్ చేయవచ్చా?

– పి.సుజాత, పాలకొల్లు

**జవాబు** : చేయవచ్చు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ గరిష్ఠంగా రెండు లక్షలవరకూ చెల్లిస్తారు. జిఓ ఎంఎస్ నం.74 హెల్త్ & మెడికల్, తేదీ.15.03.2005 ప్రకారం డెలివరీ ఖర్చులను కూడా క్లయిమ్ చేయవచ్చు. అయితే మీరు క్లయిమ్ చేసే ఆసుపత్రి రిఫరల్ హాస్పిటల్ అయి ఉండాలి.

**ప్రశ్న** : గృహ ఋణం తీసుకుని ఉన్నాను. ఇంకా ఇంటి నిర్మాణం పూర్తి కాలేదు. బ్యాంక్‌లో ప్రతినెలా వడ్డీ చెల్లిస్తున్నాను. ఆదాయపు పన్ను మినహాయింపులో వడ్డీ చూపించుకోవచ్చునా?

– పి.కృష్ణకుమారి నెల్లూరు

**జవాబు** : ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం పూర్తి అయిన తర్వాతనే వడ్డీ మినహాయింపు వర్తిస్తుంది. అయితే నిర్మాణంలో ఉన్న సమయంలో చెల్లించిన వడ్డీని నిర్మాణం పూర్తి అయిన తదుపరి 5 సం॥లలో వాయిదాల ప్రకారం చూపించుకుని మినహాయింపు పొందవచ్చు.

**ప్రశ్న** : నేను 2012 నుండి అనంతపురంలో ఎస్‌జిటిగా పని చేస్తున్నాను. రాబోవు డిఎస్‌సిలోను ఎస్‌జిటిగా గుంటూరు జిల్లాలో ఎంపిక కాబడితే నాకు వేతన రక్షణ వర్తిస్తుందా?

– ఎం.బాబు అనంతపురం

**జవాబు** : మీరు ఉన్నతాధికారుల అనుమతితో డిఎస్‌సి పరీక్షకు హాజరైతే మీకు వేతన రక్షణ ఉంటుంది.

**ప్రశ్న** : పెన్షన్ కమ్యుటేషన్‌పై సీలింగ్ ఉన్నదా?

– నాయుడు తిరుపతి

**జవాబు** : పెన్షన్‌లో గరిష్ఠంగా 40% మాత్రమే కమ్యుటెడ్ చేసుకొనవచ్చును. వచ్చే కమ్యుటేషన్ మొత్తంపై సీలింగ్ లేదు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుని భార్య ప్రసవ సమయంలోనే ట్యూబెక్టమి చేయించుకున్నారు. వారి భర్త ప్రసవ సమయంలో భార్య ట్యూబెక్టమి చేయించున్నప్పుడు భర్తకు ఇచ్చే ప్రత్యేక సెలవు మరియు 6 నెలలలోపు పెటర్నిటీ లీవు రెండూ వాడుకోవచ్చా? ఒకటే వాడుకోవాలని వారి హెచ్ఎం అభ్యంతరం పెడుతు న్నారు. సమంజసమేనా?

– ప్రసాద్ మంగళగిరి

**జవాబు** : భార్య ట్యూబెక్టమి చేయించుకున్నప్పుడు భార్యకు సహాయకుడిగా ఉండేందుకు ఉద్దేశించిన సెలవు, బిడ్డకు సంరక్షణగా ఉండేందుకు ఇచ్చిన పెటర్నిటీ లీవు వేరు వేరు. ట్యూబెక్టమి ప్రత్యేక సెలవు ఆ సయంలోనే వాడుకోవాలి. పెటర్నిటీ లీవు ప్రసవం జరిగిన 6 నెలలలోపు వాడుకోవచ్చు. కాబట్టి రెండింటిని వేరువేరుగా పరిగణిస్తూ, రెండింటిని వాడుకునే అవకాశం ఉపాధ్యాయునికి కలదు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయిని సర్వీస్ మొత్తం మీద 260 రోజులు కమ్యుటెడ్ సెలవుగా వాడుకున్నారు. ప్రస్తుత హెచ్ఎం 240 రోజులకు మించి వాడుకొనరాదని, అదనంగా మంజూరు చేసిన రోజులకు అర్ధజీతపు సెలవుగా పరిగణిస్తామని, ఆ మొత్తాన్ని తిరిగి కట్టాలని అంటు న్నారు. సమంజమేనా?

– బి.మేరి సుహాసిని తణుకు

**జవాబు** : సమంజసమే. ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనలు Rule 15B(i) ప్రకారం సర్వీసు మొత్తం మీద 240 రోజులు మాత్రమే కమ్యుటేడ్ చేసిన 20 రోజులను అర్ధజీతపు సెలవుగా మార్చి ఆ తేడాను రికవరీ చేస్తారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

"ఉపాధ్యాయులందరికీ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) తప్పనిసరి" అని 2025 సెప్టెంబర్‌లో వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు తదనంతరం 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయుల్లో ఆందోళన మొదలైంది. వెంటనే ఎస్‌టిఎఫ్ఐ జాతీయ నాయకత్వం స్పందించి దీనిపై సుప్రీంకోర్టు అత్యున్నత ధర్మాసనానికి రివ్యూ పిటిషన్ వేయించాలని చేసిన ప్రయత్నాలు ఫలించి, రాష్ట్ర ప్రభుత్వం అందుకు అంగీకరించింది. అయితే, ఆచరణలో తాత్సారం చేస్తున్నది.

ఈ నేపథ్యంలో ఫరీదాబాద్‌లో సమావేశమైన ఎస్‌టిఎఫ్ఐ జాతీయ నాయకత్వం పిలుపు మరియు యుటీయఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు నవంబర్ 30లోపు గౌరవ పార్లమెంట్ సభ్యులకు చట్టసవరణకై ప్రాతినిధ్యం చేయాలని, డిసెంబర్ 9,10 తేదీలలో డివిజన్ కేంద్రాల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించాలని, వారి నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయాలని, డిసెంబర్ 18న జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించాలని, జనవరి 15లోపు రాష్ట్రస్థాయి నిరసన ప్రదర్శనలు, జనవరి 29న న్యూఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించాలన్న పోరాట షెడ్యూల్‌లో భాగంగా డిసెంబర్ 9,10 తేదీలలో, కొన్ని చోట్ల 11న నిరసనలు చేసారు. డిసెంబర్ 18న అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, కొన్ని చోట్ల 23న నిర్వహించారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దానికి తగిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో బోధనేతర పనులను తప్పించాలని, వివిధ మేనేజ్‌మెంట్ల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నినదించారు. అన్ని జిల్లాలలో కార్యకర్తలతోపాటు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమ వార్తలు

### శ్రీకాకుళం

**డిసెంబర్ 10**

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి, జిల్లా సహాధ్యక్షులు ధనలక్ష్మి, ఉమాశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, రాష్ట్ర కౌన్సిలర్ పొందూరు అప్పారావు, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పి.సూర్యప్రకాష్, జిల్లా కార్యదర్శులు హనుమంతు అన్నాజీరావు, బి.రవికుమార్, స్వర్ణకుమారి, రాష్ట్ర కౌన్సిలర్ దమయంతి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**డిసెంబర్ 18**

రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోరుకుమార్, జిల్లా అధ్యక్షుడు ఎల్.బాబూరావు, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి. శ్రీరామ మూర్తి, జె.వి.వి. రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా సహాధ్యక్షుడు వై.ఉమాశంకర్, జిల్లా కోశాధికారి పి.సూర్యప్రకాశరావు, జిల్లా కార్యదర్శులు బి.శంకరరావు, హెచ్ అన్నాజీరావు, జి.సురేష్, జి.నారాయణరావు, టి.వి.టి.భాస్క రరావు, జి.శ్రీరామచంద్రమూర్తి, బి. గౌరీశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.దమయంతి, రాష్ట్ర కౌన్సిలర్లు కె.బాలయ్య, బి.తవిటమ్మ, సీపీఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.రవికుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.ఉమాభాస్కర్ పాల్గొన్నారు.

### పార్వతీపురం మన్యం

**డిసెంబర్ 10**

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మురళీ మోహనరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె భాస్కరరావు, జిల్లా అధ్యక్షులు టి. రమేష్, జిల్లా కోశాధికారి కె.మురళి, జిల్లా కార్యదర్శులు కె. గోవిందమ్మ, ఎం. శంకర్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. మధు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.వెంకట్ నాయుడు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఎఓకు వినతి పత్రాలు అందచేశారు.

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మురళీమోహన్ రావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె. కృష్ణారావు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్ ఒ కె. హేమలతకు వినతిని అందజేశారు.

### విజయనగరం

**డిసెంబర్ 10**

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్, జెవివిఆర్ కె ఈశ్వరరావు, నాయకులు సిహెచ్ తిరుపతి నాయుడు, జి. రాజారావు, శ్రీదేవి, అల్లు శంకరరావు, గంగాధర్, ఎస్.వెంకట రావు, పల్లి.శ్రీనివాసరావు, సుశీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఒకు వినతి అందజేశారు.

**రాజాం :**

యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్, జిల్లా కార్యదర్శి కేశవరావు, జిల్లా నాయకులు స్వామినాయుడు, సత్యన్నారాయణ, మండల నాయకులు సుధాకర్, శంకరరావు, మహేష్, రమేష్, చిట్టిబాబు, రామారావు, నాగేశ్వరరావు, కృష్ణదాసు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాసరావు, జె.వి.ఆర్.కె. ఈశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జెఆర్‌సి పట్నాయక్, రాష్ట్ర నాయకులు కె. విజయ గౌరీ, జిల్లా గౌరవాధ్యక్షులు మీసాల అప్పలనాయుడు, సహాధ్యక్షురాలు జి. పార్వతి, జిల్లా కార్యదర్శులు సిహెచ్ తిరుపతి నాయుడు, అల్లు శంకర్రావు, మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం**

**డిసెంబర్ 10**

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి ఆర్ అంబేద్కర్, గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడి రాజు, భీమిలి అధ్యక్షులు సంతోష్ కుమార్, ప్రధానకార్యదర్శి ఎల్ ఏ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మహేష్, సంతోష్, ఎస్ రమణ, ఎమ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భీమిలి డివిజన్ ఆర్.డి.ఓ. సంగీత్ మాధుర్‌కి కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్.అంబేద్కర్, గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, రాష్ట్ర కౌన్సిలర్ తడాన అప్పారావు, కోశాధికారి కె.రాంబాబు, జిల్లా సహాయ అధ్యక్షులు విజయ కుమారి, కార్యదర్శులు ఎం.రామకృష్ణ, మహ్మద్ రిజ్వాన్, రాజునాయుడు, సిహెచ్. సంతోష్, వంగా రామలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్ అందజేశారు.

**అనకాపల్లి**

**డిసెంబర్ 10**

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మీ, జివిస్ ప్రకాష్, నడిగట్ల శేష కుమార్, ఎస్‌వస్ నాగమణి, చింతాడ వెంకటరమణ, మామిడి బాబురావు, రేబాక రవి శంకర్, సత్యవేణి, ఝాన్సీ, కిషోర్, శివశ్రీ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఆర్‌టిఓ షేక్ ఆయిషాకు వినతిపత్రం అందజేశారు.

**చోడవరం :** యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి గొంది చిన్నబ్బాయ్, నాయకులు రొంగలి అక్కునాయుడు, చైతన్య శీల, టీచర్లు సరగడం జగ్గారావు, రామచంద్రరావు, కుదర కామరాజు, సత్తిబాబు, అప్పారావు, శాంతిదేవి ప్రకాష్, దేవుడు, జీవన్, ఉమా మహేష్ పాల్గొన్నారు. అనంతరం స్థానిక తహశీల్దారు ఎ.రామారావు కు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు.

**పాయకరావుపేట :** యుటిఎఫ్ నాయకులు కెవిఎస్‌ఆర్‌కె.రాజు, కట్టా లోవరాజు, శ్రీరామచంద్రమూర్తి, డి ఐజాక్, లక్ష్మణరావు, డిజెఎన్ జె. ప్రసూనాంబ, అపర్ణ, సూరిబాబు, డి అప్పారావు, చంటి, నాగరాజు, కెవిఎన్‌పి.రాజేష్, గోపాలరావు, ఫణికుమార్, ప్రసాదరావు, వరప్రసాద్, నాగేశ్వరరావు, రాములమ్మ, కట్టా శ్రీను, గర్లంక సతీష్ పాల్గొన్నారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు.

**అచ్యుతాపురం :** నాయకులు ఆర్ రవికుమార్, మారిశెట్టి వెంకట అప్పారావు, మహిమరావు, గణేష్, సలీం, కొండబాబు, అరుణ, సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు.

**నక్కపల్లి :** యుటిఎఫ్ మండల అధ్యక్షులు గారా రాజబాబు, ప్రధానకార్యదర్శి కళింగ సతీష్, గౌరవ అధ్యక్షులు డి ఆర్ కె శాస్త్రి, సహాధ్యక్షులు ఆర్ చిరంజీవి, జిల్లా గౌరవాధ్యక్షులు పంపన బోయిన వెంకట్రావు, జకీర్ అలీ, సత్యనారాయణ, నానాజీ, శ్రీకాంత్, దేవానంద్ తదితర నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ నరసింహమూర్తికి యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేసారు.

**పెందుర్తి :** విశాఖపట్నం జిల్లా ప్రధానకార్యదర్శి టీఆర్. అంబేద్కర్, కార్యదర్శులు చుక్క సత్యం, వంగా రామలక్ష్మి, పూర్వ సహాధ్యక్షులు రొంగలి ఉమ. మండల అధ్యక్షులు అప్పలరాము, నాయకులు పట్నాల తమ్మారావు, గుమ్మాల గోవింద్, అవతారం తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ను కలిసి వినతిపత్రం అందజేశారు.

**డిసెంబర్ 18**

యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి గొంది చిన్నబ్బాయ్, జిల్లా అధ్యక్షులు శ్రీమతి వత్సవాయి శ్రీలక్ష్మి, గౌరవాధ్యక్షుడు పంపన బోయిన వెంక ట్రావు, కార్యదర్శులు గుత్తుల సూర్య ప్రకాష్, శేషు, చైతన్య శీల, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ రామలింగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు.

**పాడేరు**

**డిసెంబర్ 10**

జిల్లా అధ్యక్షుడు వి.మహేశ్వరరావు, నాయకులు టి.చిట్టిబాబు, ఎం.ధర్మారావు, పి.దేముడు, ఎస్.క న్నయ్య, డివిజన్‌లోని 11 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. అనంతరం ఈ మేరకు విన తిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందించారు.

**డిసెంబర్ 18**

యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు, కార్యకర్తలు ధర్మారావు, దేముడు, కన్నయ్య, రఘునాథ్, నాగేశ్వరరావు, గంగాధర్, నారాయణ, ప్రసాద్, శ్యామ్, ధనుపతి, రాజారావు, శ్రవణ్, దుక్కు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ**

**డిసెంబర్ 10**

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రవి చక్రవర్తి, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర వర్మ, జిల్లా అధ్యక్షుడు సిహెచ్ సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కెవివి.నగేష్, జిల్లా సహాధ్యక్షురాలు బి. నాగమణి, పివిఎన్.గణేశ్వరరావు, టి.సీతారామయ్య, ఆర్.జయప్రకాష్, డి.కనక దుర్గా దేవి, ఎ. సీతారామరాజు, సిహెచ్. ఆశీర్వాదం, పి. రాజబాబు, ఎస్‌ఎస్‌ఆర్‌కె. ప్రసాద్, పి.గిరిధర్ గోపాలరావు, ఐ.ప్రసాదరావు, సిహెచ్. త్రిమూర్తులు, సిహెచ్‌వి.రమణ, ఎస్.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్‌డిఒ పి.మల్లిబాబుకు వినతిపత్రం అందజేసారు.

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.సూరిబాబు, యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రవిచక్రవర్తి, యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కెవివి. నగేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంవి. సాయిరాం, జిల్లా సహాధ్యక్షులు ఎన్.గోవింద రాజులు, సిఐటియు నాయకులు పి.వీరబాబు, యుటిఎఫ్ నేతలు బి. నాగమణి, పివిఎన్. గణేశ్వరరావు, టి.సీతారామయ్య, ఆర్.జయ ప్రకాష్, కె. పెద్దిరాజు, జి.నాగరాజు, పివివి.సత్యనా రాయణ, డి. కనక దుర్గాదేవి, ఎ. సీతారామరాజు.

టి. రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్‌కి అందజేశారు. అనంతరం కలెక్టరేట్ నుంచి డిఇఒ కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించారు. డిఇఒకు వినతి పత్రాన్ని అందజేశారు.

**డా॥బిఆర్.అంబేద్కర్ కోనసీమ**

**డిసెంబర్ 10**

రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ జ్యోతిబసు, జిల్లా ఉపా ధ్యక్షుడు జీవీ రమణ, కార్యదర్శులు వై. మురళి, పి. మురుగేశ్వర రావు, వై. బాలాజీ, వి.రత్నం, కె.శ్రీనివాస్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు టి. విజయకృష్ణ, మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు టి.శివకుమార్, జి.రామ్కుమార్, ఎన్‌వివి ప్రసాద్, డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జివి.రమణ, ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు జి వి.రమణ, జిల్లా ప్రధానకార్యదర్శి ఎంటి వి. సుబ్బారావు, జిల్లా కోశాధికారి కేశవరావు, జిల్లా మాజీ అధ్యక్షులు సురేంద్ర జిల్లా ఆఫీస్ బ్యానర్స్ వై. మురళి, దుర్గాప్రసాద్, కె. శ్రీనివాసరావు, రత్నం, అడబాల కాశి ఇంకా వివిధ మండలాల నుంచి 150మంది పైబడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

**డిసెంబర్ 10**

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, ఏ. షరీఫ్, కోశాధికారి ఈ వీఎస్ఆర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్, నాయకులు విజయగౌరి, ఇవిఎస్ఆర్.ప్రసాద్, రమేష్, వివి.రమణ, పి.శ్రీనివాసమూర్తి, నర్సారెడ్డి, రూపస్ రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఒ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.

**పశ్చిమగోదావరి**

**డిసెంబర్ 10**

జిల్లా అధ్యక్షులు పివిఎస్ విజయరామరాజు, తెలిపారు. సదరు తీర్పు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్లు వేయాలని కోరుతూ భీమవరంలో యూటీఎఫ్ నాయకులు డిసెంబర్ 10న నిరసనను తెలియజేశారు.

ఈ సందర్భంగా విజయరామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు లక్షమంది ఉపాధ్యాయుల భవితవ్యం ప్రమాదంలో పడిందన్నారు. డిఎస్సిల ద్వారా రిక్రూట్ అయి సర్వీస్‌లో అనేక శిక్షణలు పొందిన తర్వాత కూడా సర్వీస్‌లో కొనసాగాలంటే టెట్ పరీక్ష పాస్ కావలసిందే అని కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల ఉపా ధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై మన రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని చేసిన మా ప్రాతినిధ్యం మేరకు గౌరవ విద్యాశాఖా మంత్రి కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ వేయనున్నట్లు ప్రకటించారన్నారు. కాని ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ దాఖలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**డిసెంబర్ 18**

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, జిల్లా అధ్యక్షులు పి.ఎస్. విజయరామరాజు, జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్. పట్టాభిరామయ్య సహాధ్యక్షులు కె.రాజశేఖర్, కోశాధికారి పి.క్రాంతి కుమార్, జిల్లా కార్యదర్శులు పి.శివప్రసాద్, ఎస్.రత్నరాజు, టిజె.జయకుమార్, జి.రామకృ ష్ణంరాజు, కెఎస్.రామకృష్ణప్రసాద్, పి. కృష్ణకుమారి, సిహెచ్. కుమార్బుద్ధి, కె. బ్రహ్మయ్య, రాష్ట్ర కౌన్సిలర్ ఎంవి. రాజశేఖర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కెవి. సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఇఒ ఇ. నారాయణకు వినతిపత్రం అందజేశారు.

**ఏలూరు**

**డిసెంబర్ 10**

యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్. రవికుమార్, జిల్లా అధ్యక్షురాలు బి.సుభాషిణి, కోశాధికారి జివి.రంగమోహన్, సహాధ్యక్షులు ఎస్.సుధారాణి, కార్యదర్శులు అంజనాదేవి, నంబూరి రాంబాబు పాల్గొన్నారు.

**నూజివీడు టౌన్:** యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బత్తుల అనురాధ, నాయకులు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలక్టర్‌కు వినతిపత్రం అందించామన్నారు.

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రవి కుమార్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బొర్రా సుభాషిణి, గౌరవాధ్యక్షులు శ్యాంబాబు, సహాధ్యక్షులు ఎస్.సుధారాణి, కోశాధికారి జివి.రంగమోహన్, రాష్ట్ర కౌన్సిలర్ షేక్ ముస్తఫాఆలీ తదితరులతో పాటు వివిధ మండలాల నుంచి పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం కలెక్టరేట్లో డిఆరాకు, విద్యాశాఖ కార్యాలయంలో డిఇఒకు వినతిపత్రాలు అందించారు.

**కృష్ణా**

**డిసెంబర్ 10**

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి షౌకత్ హుస్సేన్ బి.కనకారావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు జె.లెనిన్ బాబు జిల్లా సహాధ్యక్షురాలు జె. ఝాన్సీ జిల్లా కార్యదర్శులు బీజీ గోపాలకృష్ణ పి పద్మాంజలి, కే రంగనాథ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ఉమా మహేశ్వర రావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎమ్ఎ షౌకత్ హుస్సేన్, బి.కనకారావు, యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు జె.లెనిన్బాబు, జిల్లా సహాధ్యక్షులు నీలం ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శులు ఎల్.నరేంద్ర, ఏవి.వరలక్ష్మి, పివి.రమణ పాల్గొన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్‌కు వినతిపత్రం అందజేశారు.

## ఎన్.టి.ఆర్.

### డిసెంబర్ 10

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య, జిల్లా సహాధ్యక్షురాలు పి. లీల, జిల్లా కార్యదర్శి డి. హరిప్రసాద్, బి. రెడ్‌స్టార్, సిటీ నాయకులు సీహెచ్ వెంకట రమణ, డి. పూర్ణ చంద్రరావు, ఎ. భరత్, ఎస్‌పి దేవ్, ఎండీ హాసన్ తదితరులు పాల్గొన్నారు.

### డిసెంబర్ 18

యుటిఎఫ్ రాష్ట్ర అధక్షులు నక్కా వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి సుందరయ్య, జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కృష్ణయ్య, సహాధ్యక్షురాలు పి.లీల, జిల్లా కోశాధికారి పి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు కె. గంగ రాజు, యన్ ముత్తయ్య, వి.కొండల రావు, పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందచేశారు.

## గుంటూరు

### డిసెంబర్ 18

యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి యు.రాజశేఖర్రావు, ఎం. కళాధర్‌లు, సహాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, ఎమిడి. షకీలాబేగం, జిల్లా కార్యదర్శులు సిహెచ్. ఆదినారాయణ, కె.సాంబశివరావు, ఎం.గోవిందయ్య, ఎ.శ్రీనివాసరావు, కె.రంగారావు, ఎం.కోటిరెడ్డి, బి.ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం గుంటూరులో జాయింట్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాత్సవ్‌కు, డిఇఒ సలీంబాషాకు వినతిపత్రాల్లో పేర్కొన్నారు.

## పల్నాడు

### డిసెంబర్ 10

యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్‌కె ఖాశీం పీరా, జిల్లా కార్యదర్శి షేక్ జమాల్, పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు ఎంవీ సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి జి.ప్రసాదరావు, డి.సాయిబాబా, డి.శ్రీనివాసరావు, ఎస్‌కె ఫిరోజాబా షా, పి.నాగేశ్వరరావు, కేకేవీఎస్ ప్రసాద్, సీహెచ్ ఆనందకుమార్, వై. రాజశేఖణ్, ఎన్.హనుమంతరావు, పి.శివశంకర్ తదితరులు ఉన్నారు. తహశీల్దార్ మధుబాబుకు వినతి పత్రం అందజేశారు.

### డిసెంబర్ 18

జిల్లా కార్యదర్శి ఎం.మోహనరావు, గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాసీం పీరా, సహాధ్యక్షుడు జేవీడీ నాయక్ తదితరులు పాల్గొన్నారు. డీఈవో కార్యాలయంలో ఏడీ వెంకటరమణ, కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వో మురళికి వినతిపత్రం అందజేశారు.

## బాపట్ల

### డిసెంబర్ 18

నాయకులు కె.శ్రీనివాసరావు, సీహెచ్. పాపారావు, జె. వినయ్ కుమార్, బి.బిక్షాలుబాబు, హరిప్రియ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు.

## ప్రకాశం

### డిసెంబర్ 18

యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్లై, నల్లూరి వెంకటేశ్వర రావు, పి. రామాంజనేయులు, జీవీ.శేషయ్య, వైవీ.వెంకట్రావు, ఆర్. నారాయణ, రమణమూర్తి, తాతా వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, సుధాకరరావు, భాస్కరరావు, దార్ల శ్రీనివాసరావు, కొండప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు

### డిసెంబర్ 10

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరావు, జిల్లా అధ్యక్షులు వివి శేషులు, జిల్లా ప్రధానకార్యదర్శి జీవి చలపతి శర్మ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి అచ్చయ్య, జిల్లా కార్యదర్శులు ఎన్. సురేంద్రబాబు ఎస్ కే ఖాజావలి, ఈ. బాలరాగయ్య, ఆర్. శైలజ రాష్ట్ర కౌన్సిలర్ ఎన్. మధుసూదన్ రావు, ఆర్ శీనయ్య, ఎస్‌కె. ఖాదర్ ఉన్నిసా మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### డిసెంబర్ 18

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవ కోటేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేషులు ,చలపతి శర్మ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య అసోసియేట్ అధ్యక్షులు ఎస్ . ఖాజావలి కార్యదర్శులు సురేంద్రబాబు నాగిరెడ్డి అనిల్ కుమార్ శైలజ శ్రావణ్ కుమార్ 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి

### డిసెంబర్ 10

శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శులు వై విజయశ్రీ, హేమాంబరధరరావు, వెంకట కష్ణయ్య, సూర్యప్రకాష్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, దక్షిణా మూర్తి, శివ కుమార్, దీపిక, మునయ్య, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

### డిసెంబర్ 18

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులుగా జి జే రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కె ముత్యాల రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, గౌరవ అధ్యక్షులుగా డి రామచంద్రయ్య, సహా అధ్యక్షులుగా ఎం కుమారస్వామి, ఈ. గీతమ్మ కోశాధికారిగా మోహన్ కార్యదర్శులుగా బండి మధుసూదన్ రెడ్డి, ఎన్ శేఖర్, కె ప్రభాకర్, మస్తానయ్య, సి సురేష్, సి వెంకటకష్ణ, ఏ పద్మజ, కే ఆదినారాయణ ( వెంకటగిరి), టి గోవర్ధన రెడ్డి, కే మోహన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు దేవరాల నిర్మల, పత్తిపాటి రమేష్ నాయుడు (పాకాల), పి. వాసుదేవరావు (గూడూరు అర్బన్) పాల్గొన్నారు.

## చిత్తూరు

### డిసెంబర్ 10

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ.రమణ, జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్. మణిగండన్, జిల్లా సహాధ్యక్షులు రెడ్డప్ప నాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్‌పి బాషా, జిల్లా కార్యదర్శులు

ఏకాంబరం, పార్థసారథి, సరిత, పంటపల్లి సురేష్, గణేష్ కుమార్, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సర్దార్, సురేష్‌బాబు, దేవరాజులు, బాపూజీ మునికృష్ణ, భానుప్రకాష్, వాసుదేవ పెళ్ళై, సారథి, రవీంద్ర, లీలావతి, శ్రీదేవి, రమేష్ నాయక్, బాలయ్య, వెంకటరత్నం, ఎల్.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అనంతరం ఆర్‌డిఓ శ్రీనివాసులుకి వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు.

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం సోమశేఖర్ నాయుడు, ఎన్ మణిగండన్,యుటియఫ్ జిల్లా నాయకులు రెహానా బేగం, రెడ్డెప్ప నాయుడు, ఎస్ పి బాషా, సిపి ప్రకాష్, కృష్ణమూర్తి,ఏకాంబరం దక్షిణామూర్తి, పార్థసారథి, ఈశ్వర్ మహేంద్ర, ఎంవి రమణ, పిసిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య

**డిసెంబర్ 10**

మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసు ముందు నిరసన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, సహ అధ్యక్షురాలు హేమలత, జిల్లా కార్యదర్శులు పురం వెంకటరమణ, భాస్కర్ రెడ్డి, ఆదినారాయణ, విజయ్ కుమార్ మదనపల్లి మండల కన్వీనర్ సుధాకర్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కడప

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఏజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల చంద్రశేఖర్, గాజుల పల్లె గోపీనాథ్, సుబ్రహ్మణ్యం, ఎంవీఎస్ రాజు, గురుమోహన్, చెన్నయ్య, మహ బూబ్ బాషా, రామకేశవ, శివప్రసాద్, గోపి నాథ్, బాబు, నాగన్న, నాగరాజు, ప్రసాద్, ప్రకాష్ బాబు, ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరిముల్లా, సునీల్ కుమార్, అశ్వాక్ అహ్మద్, విజయ్ కుమార్, కిరణ్ బాబు పాల్గొన్నారు.

## నంద్యాల

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పివి.ప్రసాద్, జె. సుధాకర్, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సుబ్బరాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ సుజాత, కార్యదర్శులు కిషోర్, రాం మోహన్, రామకృష్ణుడు షమిం బాను, చెన్నమ్మ, ముర్తుజావాలి, ఖాసీం, నరసింహారెడ్డి, అరవింద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు

**డిసెంబర్ 10**

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యుఆర్‌ఏ రవికుమార్, బి నవీన్ పాటి, జిల్లా కార్యదర్శులు లక్ష్మీదేవి, చంద్రకళ, జిల్లా సీనియర్ నాయకులు జయరాజు, నాయకులు కెంగార మోహన్, భాస్కర్, సోమన్న, హనుమన్న షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

**పత్తికొండ :** సీనియర్ నాయకులు ఆర్ ప్రసాద్ బాబు, కె.సరోజిని, కె.రామమౌళి, కె.ఆదిశేఖర్రెడ్డి, రంగస్వామి, ఆలీబాష యువరాజు, భాస్కర్, రష్ ప్రకాష్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నాగేష్, ఆకుల నాగేష్, జాగి, వీరేశ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ నాయకులు ఆర్‌డిఓ భరత్ నాయక్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

**డిసెంబర్ 18**

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేషకుమార్, జిల్లా అధ్యక్షుడు యుఆర్‌ఏ రవికుమార్, జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి యెహోషువ, జిల్లా గౌరవ అధ్యక్షుడు దావీదు, జిల్లా కార్యదర్శులు తిమ్మన్న, ఇబ్రహీం, భాస్కర్, గాద లింగన్న, వెంకటేష్, లక్ష్మీదేవి, బాబు, కౌలన్న సురేష్, చంద్రకళ, సురేష్ బాబు లక్ష్మీకాంత్ నాయక్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు చంద్రపాల్, రాష్ట్ర కౌన్సిలర్లు మల్లాది నాగరాజు, కృష్ణవేణి, ఖాసీం, ప్రసాద్బాబు, పద్మావతి పాల్గొన్నారు.

## అనంతపురం

**డిసెంబర్ 10**

స్థానిక డిఇఓ ఆఫీస్ ఎదురుగా జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి లింగమయ్య జిల్లా కార్యదర్శులు అర్జున్, ప్రమీలమ్మ సుబ్బరాయుడు, ఆడిట్ కన్వీనర్ చంద్రమోహన్, శ్రీనివాసులు, మల్లికార్జున, రమేష్, సీనియర్ నాయకులు కోటేశ్వరప్ప, సామ్సన్, తిమ్మప్ప, బాలసుబ్రమణ్యం, ఓబుళపతి, దస్తగిరి, నాగేంద్ర, ఆదిశేషులు తదితరులు పాల్గొన్నారు.

**డిసెంబర్ 18**

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గోవింద రాజులు, లింగమయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య జిల్లా కార్యదర్శులు సుబ్బరాయుడు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ సీనియర్ నాయకులు నాగేంద్ర హెంద్రీ చంద్రశేఖర్ రామాంజనేయులు మంజునాథ్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి

**డిసెంబర్ 10**

ఆర్.డి.ఓ. కార్యాలయం ఎదురుగా నిరసనలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ జిల్లా కార్యదర్శులు నరేష్ కుమార్ నారాయణస్వామి, సీనియర్ నాయకులు రమేష్, నరసింహులు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపేంద్ర, రవీంద్రనాథ, గంగాధర్, మారుతీ, అశ్వత్థప్ప, రామకృష్ణా నాయక్, సోమశేఖర్, గోవిందప్ప, హసీనా బేగం, ఆది దినేష్, హిదయతుల్లా, అశోక్ కుమార్, సత్యమయ్య, శ్రీకాంత్, ప్రభాకర్, చిన్న వెంకటేశులు, పోతులయ్య, గౌరమ్మ, భువనేశ్వరి, రాధామణి, వెంకటేష్, పెద్ది రాజు, వెంకటానాయక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఆర్.డి.ఓ. శ్రీ ఆనంద్ కుమార్ గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**డిసెంబర్ 18**

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి,యూటీఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు లక్ష్మీ నారాయణ, కందుకూరి శివా, రామకృష్ణా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, సునీల్ కుమార్, అమర్నాథ్ రెడ్డి, శేషు, మహమ్మద్రఫీ, ప్రదీప్, మురళి, కిష్టప్ప, చాంద్బాషా, నగేష్,శేషు పాల్గొన్నారు.

# జిల్లా కౌన్సిల్ సమావేశాలు

## శ్రీకాకుళం

ఉపాధ్యాయుల టెట్ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించనున్నట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మండలంలోని చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరుత్సాహం చెందాల్సిన పనిలేదని, దశలవారీగా సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. అనంతరం యుటిఎఫ్ సంఘానికి రూ.50 వేలు ఆర్థికసాయం అందించారు. అలాగే కోసమాలకు చెందిన టిడిపి ప్రధానకార్యదర్శి బొచ్చు ప్రసాదరావు రూ.30 వేలు ఆర్థిక సాయం యుటిఎఫ్ సంఘానికి అందించారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కిషోర్ కుమార్ మాట్లాడుతూ పోరాటంతోనే సమస్యల పరిష్కారం అవుతాయన్నారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శులు గొంటి గిరిధర్, రవీందర్ మాట్లాడుతూ 2010 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని అన్నారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు, ప్రధాన కార్యదర్శి బి. శ్రీరామ్మూర్తి, ఎల్.వెంకటాచలం మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ పునరుద్ధరించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు చాపర కూడలి నుంచి పాఠశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎస్. దేవేందరావు, ఎం. పద్మనాభరావు యుటిఎఫ్ నాయకులు ఎస్.కుమారస్వామి, లక్ష్మీనారాయణ, అట్ల రవికుమార్, రామచంద్రరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్వతీపురం

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్‌రావు అన్నారు. కురుపాంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో యుటిఎఫ్ 4వ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిల కోసం రోడ్డు మ్యాప్‌వేసి పిఆర్‌సి కమిటీని నియమించి సంక్రాంతి నాటికి ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర యుటిఎఫ్ నాయకులు కె. విజయ్ గౌరి మాట్లాడుతూ ప్రస్తుతం సర్వీసులో కొనసాగుతున్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు విధిస్తున్న నైట్ డ్యూటీలను తక్షణమే రద్దు చేయాలని ఇప్పటి వరకు ఉపాధ్యాయులపై తీసుకున్న క్రమశిక్షణ చర్యలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

అనంతరం యుటిఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైంది. జిల్లా అధ్యక్షులుగా కె. కృష్ణారావు, ప్రధానకార్యదర్శిగా కె.భాస్కరరావు, కోశాధికారిగా కె.మురళీతో పాటు 17మంది జిల్లాకార్య వర్గసభ్యులు, ఐదుగురు రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారు.

## విశాఖపట్నం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వంలో స్పష్టత కొరవడిందని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు అన్నారు. డిసెంబర్ 14న ఎంవిపి కాలనీలోని ఎల్ఐసి ఐక్యతా భవన్‌లో జరిగిన యుటిఎఫ్ విశాఖపట్నం జిల్లా 50వ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కారవుతాయని ఆశించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశే మిగిలిందన్నారు. ఆర్థిక బకాయిలు అలానే ఉన్నాయన్నారు. 12వ పిఆర్‌సి అమలు కాలేదని తెలిపారు. కేవలం ఒక్క డిఏతోనే సరిపెట్టడం దారుణమన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ఆసరాగా చేసుకుని ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను నిర్వహించడం తగదన్నారు. బోధనేతర కార్యక్రమాలలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయబోమనే మాటకు కట్టుబడాలని డిమాండ్ చేశారు. జాతీయ ఎస్.టి.ఎఫ్.ఐ. సహధ్యక్షురాలు ఎన్. అరుణ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి టిఆర్. అంబేద్కర్, గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, సహధ్యక్షులు కె.ముత్యాలనాయుడు, మహిళా సహధ్యక్షురాలు ఎ. విజయకుమారి, కోశాధికారిగా కె.రాంబాబు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, మహ్మద్ రిజ్వాన్, రామకృష్ణ, రాజునాయుడు, సిహెచ్.సంతోష్, శ్రీనివాస రాజు, వంగా రామలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్గా తాడాన అప్పారావు, అడిట్ కమిటీ కన్వీనర్ రియాజ్ అహ్మద్, సభ్యులుగా వివి.గిరి, అడిగార్ల శ్రీనివాస్ కుమారి, శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### అనకాపల్లి

సంక్రాంతి 2026 నాటికి ప్రభుత్వం పిఆర్‌సి ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 21న అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సభలో మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులంతా పిఆర్‌సి కోసం ఎదురుచూస్తున్నారని, వారికి సంక్రాంతి కానుకగా దీన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి గడువు 2023 జూన్ నెలతో ముగిసిందని, కనుక ప్రభుత్వం వెంటనే పిఆర్‌సి కమిషనర్‌ని నియమించాలని కోరారు.

జిల్లా ప్రధానకార్యదర్శి గొంది చిన్నబ్బాయి, జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, గౌరవ అధ్యక్షులు పంపనబోయిన వెంకటరావు, సహాధ్యక్షులు రొంగలి అక్కునాయుడు, జిల్లా కోశాధికారి జోగా రాజేష్, జిల్లా కార్యదర్శులు జిఎస్ ప్రకాష్, రమేష్, శేషు కుమార్, చైతన్య, రాష్ట్ర కౌన్సిలర్లు ఎల్లయ్య బాబు, గేదెల శాంతిదేవి, మారిశెట్టి వెంకటప్పారావు, అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### పాడేరు

ప్రస్తుతం విద్యారంగంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టుపట్టించే విధంగా ఉన్నాయని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి విమర్శించారు. స్థానిక వనవిహారి ప్రాంగణంలో అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కౌన్సిల్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. మారేడుమిల్లి గ్రామ వీధుల్లో మండల శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనుల వలన ఉపాధ్యాయులు బోధనకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీగా ఇటీవల కాలంలో రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో అనేకమార్లు ప్రాతినిధ్యం చేసి గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల లాంగ్వేజ్ పండిట్స్, పిఇటి అప్ గ్రేడేషన్ ఫైల్ ఆమోదం పొందడానికి తాను కృషి చేసినట్లు తెలిపారు. పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర్వర్మ మాట్లాడారు.

జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జి. విశ్వరాజ్, గౌరవ అధ్యక్షులు పి.కృష్ణయ్య, సహాధ్యక్షులు ఎస్. నాగేశ్వరరావు, సహాధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ప్రధానకార్యదర్శి కె. కృష్ణ, కోశాధికారిగా టి. బొజ్జయ్య ఎన్నికయ్యారు. ఆరుగురు కార్యదర్శివర్గం ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర కార్యదర్శులు టివిజిజి. చక్రవర్తి, ఎస్. కిషోర్కుమార్ వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సూరిబాబు, ఆదిరెడ్డి మారేడుమిల్లి అధ్యక్షులు పండయ్య, ప్రధాన కార్యదర్శి కె. కృష్ణారెడ్డి, పూర్వ అధ్యక్షులు డి.మహేష్ సభ్యులు అబ్బాస్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ

విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి ధ్వజమెత్తారు. యుటియఫ్ కాకినాడ జిల్లా 4వ నూతన కౌన్సిల్ సమావేశం నవంబర్ 30న తునిలో అతిథి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రాథమిక విద్యను పూర్తిగా నిర్వీర్యం చేశారని, విద్యను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ రంగానికి అప్పగించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యుటియఫ్ సుదీర్ఘ పోరాటం సాగిస్తుందన్నారు. సర్వీస్‌లో ఉన్న టీచర్లు సైతం టెట్ పరీక్ష అర్హత సాధించాలన్న నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్‌సి అమలు చేయాలని, ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు.

మాజీ ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మోడీ కనుసనల్లో నడుస్తుందని, చంద్రబాబు రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ సంపదను కార్పొరేటర్లకు అప్పగిస్తున్నారని, పోరాటాలు, ఉద్యమాలు చేస్తే ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలు ప్రత్యమ్నాయ రాజకీయ ఆలోచన చేయాలని ఐ వి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నేతలు జి. సత్యనారాయణ, గార చిట్టిబాబు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్, టీవీ చక్రవర్తి, జి ప్రభాకర్ వర్మ, కె.సత్తిరాజు, జి.అప్పలనాయుడు, ఐ. ప్రసాదరావు పాల్గొన్నారు.

### డా॥బిఆర్.అంబేద్కర్ కోనసీమ

పాఠశాల విద్యను పరిరక్షించాల్సిన తక్షణ కర్తవ్యం ప్రభుత్వంపై ఉందని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి, మాజీ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవీ) డిమాండ్ చేశారు. డిసెంబర్ 14న రాయవరం మండలం పసలపూడి చింతా సుబ్బా రాయుడు చారిటబుల్ ట్రస్ట్ వేదికగా యూటీఎఫ్ 4వ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది.

యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్రకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గోపిమూర్తి, ఐవీలు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఐదు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వం కబళిస్తుందన్నారు. యూటీఎఫ్ సంఘం హక్కుల కోసం పోరాడుతూనే, అదే సమయంలో బాధ్యతలను పంచుకుంటుందన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే నూతన పిఆర్‌సి కమిటీ చైర్మన్‌ను నియమించి, ఐఆర్ విడు దల చేయాలని డిమాండ్ చేశారు.

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కిషోర్‌కుమార్, ఎస్‌సి మనోహార్, సీనియర్ నాయకులు గారా చిట్టిబాబు, డీవీ రాఘవులు, పెంకే వెంకటేశ్వరరావు తదితరులు విద్యారంగం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ రమణ, ఎంటీవీ సుబ్బారావు, గౌరవ అధ్యక్షుడిగా పి.వెంకటేశ్వరరావు, సహాధ్యక్షులు వైవీఎస్ఎన్ బాలాజీ, మేరీ రూత్, ట్రెజరర్ కేశవరావులు ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కడలి శ్రీనివాసరావు, జి.మురళీకృష్ణ, గుంటూరి అప్పా రావు, గరగ సీతాదేవి. ఎ.గాయత్రీ దేవి, కేవీఆర్ తాతాజీ, దొంతంశెట్టి సతీష్, నల్లమిల్లి భాస్కరరెడ్డి, -కిలపర్తి శ్రీనివాసరావు, కె.అర్జునుడు, సీహెచ్ శ్రీరా మచంద్రమూర్తి, చిక్కాల శ్రీనివాస్, కె.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి

విద్యారంగంలో ప్రభుత్వం తీసుకువస్తున్న ప్రైవేట్ ధోరణి విధానాన్ని తిప్పి కొట్టి విద్యారంగాన్ని కాపాడుకుందామని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి పిలుపునిచ్చారు. మండలంలోని బల్లిపాడులో డిసెంబర్ 21న నిర్వహించిన యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగంలో ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించడమే కాక ఎక్కువ సమయం బోధన చేస్తూ విద్యార్థులకు పాఠాలు చెప్పే అవకాశాన్ని కలిగించాలని కోరారు. విద్యారంగంలో పిపిపి విధానంలో కాలేజీలను ప్రైవేటుపరం చేయడం వల్ల పేద ప్రజలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. కార్మికుల పని గంటలు పెంచుతూ ప్రభుత్వాలు బిల్లు ప్రవేశ పెట్టడం దారుణమని విమర్శించారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న వింత పోకడల కారణంగా భవిష్యత్తులో ప్రభుత్వ బడుల పనితీరు అగమ్య గోచరంగా ఉంటుందన్నారు.

జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జయకర్, షరీఫ్ మాట్లాడుతూ విద్యారంగం ఆవశ్యకతను వివరిస్తూ దీన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని ఉద్యమ బాటను వివరించారు. జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. తాళ్లపూడి మండలంలో యుటిఎఫ్ శాఖను నెలకొల్పిన ఉపాధ్యాయుడు పాటూరి సూరయ్య పేరుతో సభా ప్రాంగణం, మాజీ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ పేరుతో సభా వేదిక ఏర్పాటు చేసారు.

ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జయబాబు, జిల్లా నాయకులు విజయ గౌరీ, మనోజ్ కుమార్, సీతాదేవి, రాఘవులు, మండల నాయకులు బి.శంకర్, క్రాంతి కుమార్, వెంకటరమణ, శ్రీనివాస్, సుబ్బలక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఏలూరు

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వాలు తీవ్రంగా నష్టపోయాయని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అన్నారు. డిసెంబర్ 7న దెందులూరు టీటీడీ కల్యాణ మండపంలో యూటీఎఫ్ జిల్లా 4వ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ముస్తఫా అలీ, ఆర్.రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోపీమూర్తి, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని కోరారు. బోధనేతర కార్యక్రమాలు రద్దు చేయాలని డిమాండ్ చేసారు. 12వ పిఆర్‌సి, ఐ.ఆర్. ప్రకటించాలని, విద్యామంత్రి విద్యారంగంలో జోక్యం చేసుకోవాలని కోరారు. తొలుత కామ్రేడ్ షేక్ సాబ్జీకి నివాళులు అర్పించారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి. మనోహర్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన శాఖ యుటిఎఫ్ అని అన్నారు.

నూతన కమిటీ గౌరవాధ్యక్షులు ఎం.వి.శ్యాంబాబు, అధ్యక్షులు బి.సుభాషిణి, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, జి.ఎస్.సుధారాణి, ప్రధానకార్యదర్శి ఆర్.రవికుమార్, కోశాధికారి జి.వి.రంగమోహన్‌తో బాటు 14మంది ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర కౌన్సిలర్స్, ఆడిట్ కమిటీ సభ్యులు, జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## కృష్ణా

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కృష్ణాజిల్లా శాఖ 51వ నూతన కౌన్సిల్ సమావేశం డిసెంబర్ 21న బంటుమిల్లిలోని సి-కన్వెన్షన్ హాల్లో జరిగింది.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్కరణలు ఫలితంగా నేటి విద్యావిధానంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నానాటికి దిగజారు తోంద న్నారు. ప్రభుత్వ విధానాలు ప్రైవేటీకరణకు దారి తీస్తున్నాయని విమర్శించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ అలు పెరుగని పోరాటాలు చేస్తోందన్నారు. ఉద్యోగ ఉపా ధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన పెడన ఎంఎల్‌ఎ కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా సబ్ కమిటీ ప్రవేశపెట్టిన తీర్మానాలు సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

అనంతరం కృష్ణా జిల్లా శాఖ 2025-26 సంవత్సరానకు సంబంధించి నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కృష్ణాజిల్లా శాఖ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎండి షౌకత్ హుస్సేన్, వి కనకారావు తిరిగి ఎన్నికయ్యారు. ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శులు కెఏ ఉమామహేశ్వరరావు, ఎస్‌పి మనోహర్

కుమార్, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల విద్యాశాఖ అధికారులు, వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.**

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తప్పని సరిగా టెట్ రాయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా 4వ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు అధ్యక్షతన తిరువూరు మండలం లక్ష్మీపురం మను గార్డెన్స్‌లో డిసెంబరు 21న జరిగింది. ప్రధాన వక్తగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోర్టులో వెంటనే రివ్యూ పిటీషన్ వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల చెల్లింపులలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది ప్రజలతో మమేకమైతేనే ప్రభుత్వ పాఠశాలలు నిలబడతాయని, దీనిని ఒక సామజిక ఉద్యమంగా తీసుకోవాలని సూచించారు.

యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్‌పి మనోహర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో నాలుగు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పిఆర్‌సి కమీషనర్‌ను నియమించి 29% ఐ.ఆర్.ప్రకటించాలని కోరారు.

ఈ సమావేశంలో నూతన కమిటీని కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. యుటీఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె.శ్రీనివాసరావు, ఏ. సుందరయ్యలు, గౌరవాధ్యక్షుడు మహేశ్వర వెంకటేశ్వరరావు, సహాధ్యక్షులుగా ఎం.కృష్ణయ్య, సహాధ్యక్షురాలుగా పి.భవాని, కోశాధికారి కె.గంగరాజు పాటు కార్యదర్శులు, ఆడిట్ కమిటీ, రాష్ట్ర కౌన్సిలర్స్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎన్నికల అధికారిగా యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొర్రా సుభాషిణి వ్యవహరించారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు డివి కృష్ణ, యుటిఎఫ్ మాజీ నాయకులు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

**గుంటూరు**

ఉపాధ్యాయులు సామాజిక చైతన్యానికి పునాదులని, అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలు కలిగిన యుటిఎఫ్ ఐక్యతతో ఉద్భవించిందని, అదేవిధంగా కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. డిసెంబర్ 14న యుటియఫ్ గుంటూరు జిల్లా 51వ కౌన్సిల్ సమావేశం చేబ్రోలులో ఆర్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యు రాజశేఖర్ అధ్యక్షతన సభలో లక్ష్మణరావు ప్రసంగించారు.

సమావేశ ప్రారంభానికి ముందు ఉపాధ్యాయులు కోలాటం ప్రదర్శనలో పాల్గొని విద్యార్థులతో కలిసి నృత్యం చేశారు. అనంతరం ప్రారంభమైన సమావేశంలో కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్లైన్ యాప్ విధానంతో ఉపాధ్యాయులు బోధనకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో విద్యార్థులకు ఉపాధ్యాయునికి మధ్య దూరం పెరుగుతుందని ఇది భవిష్యత్తుకు అంత మంచిది కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని ప్రభుత్వాలను ఈ సందర్భంగా ఆయన కోరారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్, మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే బాధ్యత యుటిఎఫ్ నెరవేరుస్తుందని, అన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ వి కృష్ణయ్య మాట్లాడుతూ యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం మా కళాశాలలు జరగటం ఆనందంగా ఉందని అన్నారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మినారాయణ మాట్లాడుతూ సామాజిక పోరాటాల్లో, ఆందోళనల్లో యు.టి.ఎఫ్ ముందువరుసలో ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై యుటిఎఫ్‌కు సిఐటియు పూర్తి సహకారం అందిస్తుందని లక్ష్మీనారాయణ అన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణ కమిటీ చైర్మన్ ఎం హనుమంతరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాయుడు, రాష్ట్ర అధ్యయన కమిటీ సభ్యులు ఎన్ కుమార్‌రాజా, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కోశాధికారి యన్ తాండవకృష్ణ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యు రాజశేఖర్ రావు, ప్రధానకార్యదర్శి ఎం కళాధర్, సహాధ్యక్షురాలు వై నాగమణి పాల్గొన్నారు.

జిల్లా గౌరవ అధ్యక్షులు పివి శ్రీనివాసరావు, సహాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోశాధికారి యం డి దౌలా, జిల్లా బికార్యదర్శి జి వెంకటేశ్వరరావు, మండల శాఖ అధ్యక్షులు ఎన్ ఖాదర్బాషా, ప్రధానకార్యదర్శి పార్థసారథి జిల్లాలోని జిల్లాలోని అన్ని మండలాలు పట్టణాలు మున్సిపాలిటీలో ఉపాధ్యాయులు యుటిఎఫ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన జిల్లా కార్యవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులు పి.వి శ్రీనివాసరావు, అధ్యక్షులు యు రాజశేఖర రావు, సహాధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, ఎండి షకీలా బేగం, ప్రధానకార్యదర్శి ఎం కళాధర్, కోశాధికారి ఎం.డి. గయా సుదౌలా, జిల్లా కార్యదర్శులు, ఆడిట్ కమిటీ, రాష్ట్ర కౌన్సిలర్స్, జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికైనది.

**బాపట్ల**

సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రకారం ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ అర్హత కలిగి ఉండాలని, ఈ తీర్పు లక్షమంది ఉపాధ్యాయుల పై ప్రభావం చూపనుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు అన్నారు. డిసెంబర్ 14న స్థానిక ఎన్‌జిఓ హోంలో జరిగిన యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి లక్ష్మణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుతో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత సమస్యగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వెంటనే రిట్ పిటిషన్ వేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 2009 క్లాజ్ 23(2)కి సవరణ చేసే విధంగా ప్రతిపాదనలు పంపాలని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ ఈ సమస్యపై వెంటనే దృష్టి సారించాలన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ బోధనేతర పనుల వలన విద్యార్థులకు బోధన సమయం కుంటుబడు తున్నదన్నారు. పిటిఎం సమావేశాలు పిల్లలకు ఉపయోగపడే విధంగా ఉండాలే గాని ప్రచార ఆర్భాటంగా ఉండకూడద న్నారు. పాఠశాలలు ప్రయోగశాలలుగా మారుతున్నాయని, విద్యార్థుల ప్రగతికి దోహదపడే విధంగా విధానాలు ఉండాలని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు ఎప్పటికీ చెల్లిస్తారో చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం తగు నిర్ణయాలతో ఆర్థిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. పాఠశాల విద్యలో తెస్తున్న సంస్కరణలు విద్యార్థుల స్థాయిని పెంచే విధంగా ఉండాలే గాని అవి విద్యార్థులకు ఉపాధ్యాయులకు సమస్యగా మారకూడదని తెలియజేశారు. పదో తరగతి విద్యార్థుల 100 రోజులు యాక్షన్ ప్లాన్ అమలులో సెలవు రోజులలో మినహాయించే విధంగా అవకాశం కల్పించాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు తెలిపామని చెప్పారు.

అధ్యక్షులుగా జె వినయ్ కుమార్, ప్రధానకార్యదర్శిగా అడుగుల శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా కందిమల్ల రవిబాబు, సహాధ్యక్షు లుగా ఎంబి సుబ్రహ్మణ్యం, బి పద్మ, కోశాధికారిగా ఎం వెంకటేశ్వర రెడ్డితో పాటు జిల్లా కార్యదర్శి, ఆడిట్ కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కెఏ ఉమామహేశ్వరరావు వ్యవహరించారు. సమావేశంలో యుటిఎఫ్ నాయకులు పాపారావు, భిక్షాలు బాబు, భవనం శ్రీనివాసరెడ్డి, శాంతారావు, వినోద్‌బాబు, హరిప్రియ, రావి పద్మావతి, విజయలక్ష్మి, సత్యనారాయణ, రామాంజ నేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నెల్లూరు**

డిసెంబర్ 14న నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో యూటిఎఫ్ 51వ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.వి. శేషులు అధ్యక్షత వహించారు.

ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాబు రెడ్డి, ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి ఎన్ నవకోటేశ్వరావు హాజరైయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సాల్ట్ పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విధానాలు మార్పు చేయడం వలన విద్యార్థులు ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతు న్నారన్నారు. ఉపాధ్యాయులకు పాఠశాలలలో బోధన కన్నా బోధనేతర పనులు ఎక్కువ అయ్యాయని విమర్శించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు ఏవి పట్టించుకోలేదన్నారు. ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కౌన్సిల్ సమావేశంలో గత సంవత్సరకాలం జిల్లా కమిటీ చేసిన కృషి నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ ప్రవేశపెట్టడం, దానిపై అన్ని మండల శాఖలు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎం.సి.అచ్చయ్య, అధ్యక్షులుగా వీరి శేషులు, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్.కె ఖాజావలి, అసోసియేట్ అధ్యక్షురాలు పి. సుభాషిని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జీవి చలపతి శర్మ, కోశాధికారిగా ఏ మురళీధర్ రావు, 14 మంది జిల్లా కార్యదర్శులను, ఏడుగురు రాష్ట్ర కౌన్సిలర్లు, ఏడుగురు ఆడిట్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**తిరుపతి**

విద్యారంగంలో వస్తున్న నూతన ధోరణులు, ప్రభుత్వం అనుసరి స్తున్న విధా నాలతో విద్యారంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దీన్ని గమనించి ప్రభుత్వ విద్యారంగం పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రమణ్యం కోరారు. డిసెంబర్ 21న సూళ్లూరుపేట, సత్యసాయి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు జిజె రాజశేఖర్ అధ్యక్షతన యూటీయఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.

మాజీ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలను 6రకాలుగా విభజించి అనేక ప్రయోగాలు చేశారని విమర్శించారు. ఆరోజు ఈ విధానాన్ని వ్యతిరేకించిన ఇప్పటి ప్రభుత్వం, అధికారంలోకి రాగానే 9 రకాలు పాఠశాలలుగా విభజించి విద్యావ్యవస్థలో నూతన పరిణామాలకు దారి తీసిందని తెలిపారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో పాటు అనేక పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం అనేక

యూటీయఫ్ పూర్వ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఒకపక్క విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చాలని ప్రతిపాదిస్తూనే, మరో పక్క అనేక కార్యక్రమాల అమలు పేరుతో ఉపాధ్యా యులను బోధనకు దూరం చేయడం తగదని తెలిపారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, ఒక ప్రత్యేక చొరవ తీసుకొని ఇప్పటివరకు ఉన్న బకాయిలను పూర్తిగా చెల్లిస్తే, భవిష్యత్తులో బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు చెల్లించే అవకాశం వస్తుందని తెలిపారు. వెంటనే పిఆర్‌సి కమిటీని నియమించాలని, అంతవరకూ మధ్యంతర భృతిని ప్రకటించాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఉపాధ్యాయులు అందరూ టెట్ పాస్ అవ్వాలని పేర్కొనడం సమంజసంగా లేదని, దీన్ని రద్దు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సౌహార్ద్ర సందేశం ఇచ్చిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ చారిత్రక, సాంస్కృతిక, నేపథ్యం కలిగిన భారత దేశంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం చరిత్రకు సంబంధించిన అనేక అంశాలను వక్రీకరిస్తోందని, విద్యార్థులకు సిలబస్‌తో సంబంధం లేని విషయాలను పాఠ్య పుస్తకాలలో చొప్పించి, వారిని శాస్త్రీయ తతో కాకుండా మూఢ నమ్మకాల వైపు మళ్ళిస్తోందని, ఈ విధానాలను విడనాడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.జె.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రెడ్డప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిర్మల, జిల్లా గౌరవ అధ్యక్షులు రామ చంద్రయ్య, సహాధ్యక్షులు కుమారస్వామి, గీతమ్మ, కోశాధికారి మోహన్ బాబు, స్థానిక జిల్లా కార్యదర్శి కావూరి ప్రభాకర్, యూటీయఫ్ జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా నాయకులు వివిధ మండలాల నుండి విచ్చేసిన కార్యకర్తలు పాల్గొన్నారు.

### చిత్తూరు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్, పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి జీవీ.రమణ తెలిపారు.

జిల్లా నూతన అధ్యక్షులుగా రెడ్డప్ప నాయుడు, ఎన్. మణిగండన్, గౌరవ అధ్యక్షులుగా కే.సదాశివరెడ్డి, సహాధ్యక్షులుగా ఎస్. రెహనా బేగం, డి.ఏకాంబరం, జిల్లా కార్యదర్శులుగా గాలి సురేష్, బి. ఈశ్వర మహేంద్ర, ఎం.పార్థసారథి, పంటపల్లి సురేష్, పీసీ బాబు, ఎం. శ్రీనివాసులు, ఎం. శశికుమార్, కే వంశీకృష్ణ, బి.రామ్మూర్తి నాయక్, రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎం. సోమశేఖర నాయుడు, టి.రఘుపతి రెడ్డి, కె.దీనావతి, ఎస్‌పి బాషాలను ఎన్నుకున్నారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వెంకటేశులు, సభ్యులుగా వి. సాధన కుమార్, కె. జయరాజ్, డి.రవీంద్రబాబు, కె.మోహన్ రెడ్డి, వి.భాస్కర్, మహిళా కమిటీ కన్వీనర్ డి.మంజులరాణి, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ కె.మురళీకృష్ణ, సిపిఎస్ కమిటీ కన్వీనర్ జి.సుధాకర్, ప్రచురణాల కమిటీ కన్వీనర్ జి.రవీంద్ర, స్టడీ సర్కిల్ కన్వీనర్ వి.యువరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎం.మోహన్, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బివి.రమణ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయ సంక్షేమం నిమిత్తం రాజీ లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

### అన్నమయ్య

ఉపాధ్యాయులపై పెడుతున్న అదనపు పని భారాన్ని తగ్గించి విద్యార్థుల చదువు పై ఏకాగ్రత పెట్టేలా ప్రభుత్వం సహకరించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని తిరుపతి మార్గంలో ఉన్న ఎస్వి ఎస్ఎస్ కల్యాణ మండపంలో ఆదివారం యుటిఎఫ్ 4వ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జెండా ఆవిష్కరణతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ రంగానికి ఇచ్చిన హామీలకు భిన్నంగా అనేక నిర్ణేతర కార్యక్రమాలను ఉపాధ్యాయులపై రుద్దడం కారణంగా పిల్లల చదువుపై తగినంత ఏకాగ్రత చూపలేకపోతున్నామని పేర్కొన్నారు. ఫలితంగా ఈ ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ పాఠశాల నుంచి 15 లక్షల మంది విద్యార్థులు ఇతర ప్రైవేట్ పాఠశాలలకు వలస వెళ్లారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు క్రమంగా తగ్గుతుండడంతో ఉపాధ్యాయుల పోస్టులు కూడా తగ్గి, రాష్ట్రంలో 5 వేలకుపైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇంతవరకు 12వ పిఆర్సి కమిటీ వేయకపోవడం శోచనీయమన్నారు. అన్ని అర్హతలతోనే ఉపాధ్యాయులలో వృత్తిలోకి వచ్చిన వారిని మళ్లీ టెట్ వ్రాయమనడం విచిత్రంగా ఉందన్నారు. దీనిని పూర్తిగా రద్దు చేయడానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జయచంద్రారెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి జాబిర్, సహ అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా కార్యదర్శి అక్రం బాష, చంద్రశేఖర్, విశ్వనాథ రెడ్డి, సుధాకర్, డివైఇఒ లోకేశ్వర్ రెడ్డి, ఎంఇఒ రెడ్డిబాష, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కడప

సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకవర్గాలు సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మీరాజా పేర్కొన్నారు. డిసెంబర్ 21 స్థానిక డిసిఎల్ కల్యాణ మండపంలో నిర్వహించిన యుటిఎఫ్ 45వ జిల్లా కౌన్సిల్ సమావేశాలకు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. అంతకు ముందు ఆర్‌టిసి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి

డిసిఎల్ కల్యాణ మండపం వరకు ఉపాధ్యాయులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. నిధుల ప్రతినిధుల సభను ఉద్దేశించి లక్ష్మీరాజ మాట్లాడుతూ సంస్కరణల అమలు పేరుతో పాలకవర్గాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతలనుండి క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని, అందులో భాగంగానే పాఠశాలల్లో నిరంతరం ఉపాధ్యాయుని బోధనా సమయాన్ని హరిస్తూ, బోధనేతర కార్యక్రమా లలో భాగస్వాములను చేస్తున్నారని పాలక వర్గాలు విద్యారంగాన్ని ప్రయోగశాలగా మార్చి వింతైన వినూత్న పద్ధతులలో నిరంతరం ఉపాధ్యాయులను వేధిస్తున్నారని ఆరోపించారు.

యుటిఎఫ్ ప్రచురణల విభాగం రాష్ట్ర చైర్మన్ ఎం.హను మంతరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యా యులకు అనేక హామీలనిచ్చిన కూటమి ప్రభుత్వం, ఉద్యోగుల అండదండలతో గద్దెనెక్కి ఇప్పుడు ఉద్యోగులను విస్మరించడం దుర్మార్గమన్నారు. ఉద్యోగుల ఆర్థిక బకాయిల చెల్లింపులో మీనమేషాలు లెక్కిస్తున్నారని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ప్రకటించుకునే పాలకులు ఉద్యోగుల విషయంలో మొండిగా వ్యవహరించడం మంచిది కాదన్నారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్. నాగార్జున రెడ్డి, సహాధ్యక్షులు వై. రవికుమార్, డి. సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జెవివి మాజీ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్, డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వి.శివ కుమార్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సి. శ్రీనివాసులు, సి.వి.రమణ, కె. చెన్నయ్య, కె. మురళి కృష్ణ, బి.ప్రసన్న లక్ష్మి, ఎస్. ఎజాస్ అహమ్మద్, టి.శివ ప్రసాద్, ఈ.బాల జోజి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి. క్రిష్ణారెడ్డి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ పాల్గొన్నారు.

## కర్నూలు

10వ తరగతి పరీక్షల స్పెషల్ క్లాస్‌ల ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయొద్దని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణకు సంబంధించి 12వ పిఆర్‌సి కమిషన్ వెంటనే ప్రకటిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిసెంబర్ 14న యుటిఎఫ్ కర్నూలు జిల్లా కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు రవికుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కె. సురేష్ కుమార్, లక్ష్మీరాజాలు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉన్నటువంటి ఉపాధ్యా యులకు టెట్ పరీక్ష నిర్వహించడం సరైనది కాదన్నారు. టెట్ పరీక్షను ఉపసంహరి ంచుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులకు స్వేచ్ఛాయుతంగా బోధన చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల పెండింగ్ ఆర్థిక బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాల న్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటీ మాట్లాడుతూ ఇన్ సర్వీస్ లోని ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

